Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 12 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



పాక్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు హైజాక్ 11లో



# యువత కోసం రాజీవ్ యువ వికాసం

## 2025-26 బడ్జెట్‌లో రూ. 6 వేల కోట్లు కేటాయింపు

5 లక్షల మంది యువతకు లబ్ధి.. ఒక్కొక్కరికి రూ. 3 లక్షలు చేయూత

పలు స్వయం ఉపాధి పథకాల అమలు .. 15వ తేదీన విధివిధానాలను ప్రకటిస్తాం

అదే రోజు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు.. ఏప్రిల్ 6 నుంచి దరఖాస్తుల పరిశీలన..

లబ్ధిదారుల ఎంపిక .. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావం రోజున..

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 11:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతీయువకులకు చేయూతనందించేందుకు 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ పథకం ద్వారా 5లక్షల మంది నిరుద్యోగ యువతకు లబ్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా ఒక్కొక్కరికి రూ. 3 లక్షల చొప్పున సాయమందిస్తామని చెప్పారు. ఇందుకోసం 2025-26 బడ్జెట్‌లో రూ.6 వేల కోట్లను కేటాయిస్తున్నట్లు వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని వీర వనిత చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యువతను పూర్తిగా విస్మరించిందన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువత స్వయం ఉపాధితో పాటు వారి అభ్యున్నతికి దోహదపడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాలు అందకపోవడంతో ఇబ్బందులు పడ్డారని భట్టి వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామన్నారు.

### చాకలి ఐలమ్మ వర్సిటీకి రూ. 540 కోట్లు

వీరవనిత చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణానికి రూ. 540 కోట్లు కేటాయించినట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దడానికి అద్భుతమైన నిర్మాణాలు చేయడానికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. యూనివర్సిటీలో ఉన్న హెరిటేజ్ భవనాలను పునరుద్ధరిస్తామన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15.5 కోట్లు, అదే విధంగా నూతన భవన నిర్మాణాలకు తక్షణమే రూ. 100 కోట్లు విడుదల చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు.

# సభలో నిలదీద్దాం

రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై అసెంబ్లీలో మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్, పీఆర్సీ అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకి చ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి.
- కే చంద్రశేఖర్‌రావు



## అనుభవం, జ్ఞానం లేదు.. కామన్‌సెన్స్ వాడరు

- సీఎం రేవంత్, మంత్రి వర్గం పనితీరు గుడ్డెద్దు చేలో పడినట్టు ఉంది
- బీఆర్ఎస్ శాసనసభాపక్ష భేటీలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్య
- పార్టీ సీనియర్ సభ్యులు 'షాడో కేబినెట్'లా వ్యవహరించాలి
- గత ఏడాది కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలైంది
- ప్రభుత్వ అప్పులు, బడ్జెట్ లెక్కలపై అధ్యయనం చేయాలి
- ప్రతి అంశంపై ఆధారాలతో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలి
- రైతాంగ సమస్యలే కేంద్రంగా నిలదీయాలి
- బీఆర్ఎస్‌పై నిందలను బలంగా తిప్పికొట్టాలని దిశానిర్దేశం

**హైదరాబాద్:** "ముఖ్యమంత్రికి అనుభవం, జ్ఞానం లేకున్నా కనీసం కామన్ సెన్స్‌ను కూడా ఉపయోగించడం లేదు. సీఎంకు అనుభవం లేని సందర్భంలో మంత్రివర్గంలో ఒకరిద్దరు అనుభవజ్ఞులు దిశానిర్దేశం చేసి ప్రభుత్వాన్ని నడుపుతారు. కానీ రాష్ట్రంలో సీఎం, మంత్రివర్గం పనితీరు గుడ్డెద్దు చేలో పడినట్లుగా ఉంది. హామీలు, పథకాల అమలును పక్కనపెడితే ప్రజల కనీస అవసరాలైన సాగు, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటివి కూడా అందించలేకపోతున్నారు. రేవంత్ ప్రభుత్వం కేవలం ఏడాదిలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంది. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని వాటిని అసెంబ్లీలో ఎత్తిచూపడమే మన మీద ఉన్న అతి పెద్ద బాధ్యత" అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీ అధ్యక్షుడు కె. చంద్రశేఖర్‌రావు దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న అవాస్తవాలు, వేస్తున్న నిందలను తిప్పికొట్టాలని సూచించారు. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మంగళవారం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ శాసనసభాపక్షం సమావేశమైంది. 3 గంటల పాటు జరిగిన ఈ భేటీలో బీఆర్ఎస్ తరఫున అసెంబ్లీలో లేవనెత్తాల్సిన అంశాలు, అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

### అప్పులు సహా.. అన్నీ అబద్ధాలే!

"రాష్ట్ర అప్పుల లెక్కలపై రేవంత్, మంత్రులు అబద్ధాలు చెప్తున్నారు. గత ఏడాదికాలంలో రాష్ట్ర ఆర్థిక రంగం కుదేలైంది. బడ్జెట్‌తోపాటు సవరించిన అంచనాలను కూడా ప్రభుత్వం సభ ముందు పెడుతుంది. ఆదాయ లోటు కూడా భారీగా ఉండబోతోంది. అందువల్ల బడ్జెట్ ప్రతిపాదనలను లోతుగా అధ్యయనం చేయండి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో వివిధ శాఖల మంత్రులుగా - మిగతా 11వ లో

### నేడు అసెంబ్లీకి కేసీఆర్

బుధవారం నుంచి ప్రారంభమవుతున్న అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. ఆయన మంగళవారం ఉదయం ఎర్రవల్లి నివాసం నుంచి వచ్చి తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ శాసనసభాపక్ష భేటీలో పాల్గొన్నారు. అనంతరం నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. మూడు రోజుల పాటు ఆయన ఇక్కడే ఉంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం లేదా ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగే చర్చలో కేసీఆర్ పాల్గొనే అవకాశం ఉందని వెల్లడించాయి.



# 42 మంది అధికారులపై క్రిమినల్ కేసులు?

ఈఎన్సీ నుంచి జేఈ వరకు.. కాళేశ్వరం అవినీతిపై సిఫారసు చేసిన విజిలెన్స్ విభాగం

విజిలెన్స్ కమిషన్‌తోపాటు ప్రభుత్వానికి చేరిన విజిలెన్స్ నివేదిక

త్వరలోనే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు..

**హైదరాబాద్, మార్చి 11:** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, అక్రమాలు, అవకతవకలకు.. అలాగే నిర్వహణ లోపాలకు బాధ్యులుగా మొత్తం 42 మంది ఇంజినీరింగ్ అధికారులను గుర్తించినట్టు, వారందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని విజిలెన్స్ విభాగం సిఫారసు చేసినట్టు తెలుస్తుంది. ఈ 42 మంది అధికారుల్లో నీటిపారుదల శాఖలోని ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్) నుంచి మొదలుకుని క్షేత్రస్థాయిలో కాళేశ్వరం నిర్మాణాన్ని ప్రత్యక్షంగా చూసి, పర్యవేక్షించి, నిర్మాణ పనుల్లో భాగస్వాములైన జేఈ (జూనియర్ ఇంజినీర్) వరకు ఉన్నట్టుగా విశ్వసనీయంగా అందిన సమాచారం. అలాగే నీటిపారుదల శాఖలోని ఇంజనీరింగు అధికారులతో పాటు.. కాళేశ్వరం నిర్మాణ వ్యవహారాలు, ఆర్థిక పరమైన లావాదేవీలకు సంబంధించి నీటిపారుదల శాఖ, ఆర్థిక శాఖలో పనిచేసిన పలువురు ఐఏఎస్, ఇతర ఉన్నతాధికారుల పాత్రను కూడా - మిగతా 2వ పేజీలో

# ఆరు గ్యారెంటీల అమలుపై సీఎం కాలయాపన


వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే నాపై ఆరోపణలు

అన్నీ చేయిదాటాక కేంద్రాన్ని నిధులు కోరడం పిల్లల చేష్ట

ఢిల్లీ మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 11:** ముఖ్యమంత్రిగా తన వైఫల్యాలను కప్పిపుచ్చు కునేందుకే రేవంత్‌రెడ్డి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి మం డిపడ్డారు. ఢిల్లీలో మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముం దు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయకుండా సీఎం కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఏ ముఖ్యమంత్రి అయినా రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులకు తగ్గట్టుగా కార్యాచరణ రూపొందించుకోవాలని, అన్నీ చేయిదాటి పోయా క నిధులు విడుదల చేయాలని కేంద్రాన్ని కోరడం చిన్న పిల్లల చేష్టలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3 లక్షల కోట్లు ఉన్న తెలంగాణ అప్పు, కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ. 7.5 లక్షల కోట్లకు చేరుకున్నదని దుయ్యబట్టారు. అప్పుల భారం తో ప్రభుత్వం కనీసం వడ్డీలు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. బీజేపీ ఇచ్చిన హామీ ఇచ్చిన మేరకు ఆర్ఆర్ఆర్ కలను నిజం చేస్తామని స్పష్టం చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ పనులు 65 శాతం పనులు పూర్తయ్యాయని, 2026 ఏప్రిల్‌లో ఫ్యాక్టరీలో ఉత్పత్తి కూడా ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఎంపీలు ఫ్యాక్టరీకి భూమిపూజ చేసి న విషయం కూడా తెలియకుండా కేంద్ర రైల్వేమంత్రికి వినతిపత్రం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. రైతుభరోసా, మహిళలకు ఇచ్చిన హామీలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, పింఛన్లు, ప్రతి మండలంలో విద్యాసంస్థలపై కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో చర్చ లేకుండానే అమలు చేస్తే బాగుంటుందని హితవు పలికారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని బీజేపీ నెరవేరుస్తుందని స్పష్టం చేశారు.






# కవితక్కకు చెక్ పెట్టేందుకు రాములమ్మ..

హైదరాబాద్, మార్చి 11 (వాయిస్ టుడే)

విజయశాంతిని ఏ విధానంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించారు? దీని వెనక కాంగ్రెస్ పాటించిన విధానాలు ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇప్పుడు తెలుస్తున్నాయి. వీటిని స్వయంగా విజయశాంతే చెప్పారు. ఎమ్మెల్సీగా నామినేషన్ వేయడానికి ఆమె శాసనమండలికి సోమవారం వెళ్లారు. ఆమె వెంట వందల మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. ఈ క్రమంలోనే ఆమెను మీడియా ప్రతినిధులు కలిసి పలు ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా ఆమె వాటికి స్పష్టమైన సమాధానాలు చెప్పారు.." నన్ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. శాసనమండలిలో ప్రభుత్వం తరపున నేను మాట్లాడతాను. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. మండలిలో కవితకు సభ్యత్వం ఉంది. నాక్కూడా అందులో ఇప్పుడు సభ్యత్వం లభించింది. నేను ఒక ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చాను. నా వాణి నేను వినిపిస్తాను.. కవిత బీసీ వాదం ఎత్తుకుంటే.. బీసీనైన నన్ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. మండలిలో ప్రభుత్వంపై విమర్శలు చేసే విపక్షాలకు సరైనతీరుగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత నాపై కూడా ఉంది. ఒకరకంగా కవితకు నేను ఏంటో చూపించాల్సిన అవసరం ఉందని" విజయశాంతి పరోక్షంగా వ్యాఖ్యానించారు.

విజయశాంతిని శాసనమండలికి పంపించడానికి ప్రధాన కారణం.. కవితకు దీటైన నాయకురాలు ఉండాలని.. అందువల్లే కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని మండలికి పంపించిందని మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇక ఇదే సమయంలో విజయశాంతి కూడా కవితకు పోటీ ఇస్తానని చెప్పడం.. నేనంటే చూపిస్తానని వ్యాఖ్యానించడం.. సంచలనం కలిగిస్తోంది. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్ పై విడుదలైన అనంతరం కవిత శాసనమండలిలో బీసీ వాదం వినిపిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క మహిళ నాయకురాలు కూడా కవితకు దీటుగా సమాధానం ఇవ్వలేకపోతున్నారు. అందువల్లే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విజయశాంతిని ఎమ్మెల్సీగా నియమించింది అని తెలుస్తోంది. ఇక ఇదే విషయంపై విజయశాంతి కూడా క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి ఒక లక్ష్యంతోనే తనను ఎమ్మెల్సీ చేశారని వ్యాఖ్యానించారు. అయితే ఎమ్మెల్సీగా గెలిచారు కాబట్టి.. మంత్రివర్గంలో అవకాశం దక్కుతుందా అని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. లెట్స్ వెయిట్ అండ్ సి అని విజయశాంతి బదులు ఇచ్చారు. అంటే ఈ లెక్కన విజయశాంతి త్వరలో మంత్రి కూడా కాబోతున్నారని తెలుస్తోంది. అయితే విజయశాంతికి మంత్రిత్వ శాఖ ఇస్తే మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేసిన వారు ఊరుకుంటారా? అధిష్టానం పై ఆగ్రహం వ్యక్తం చేయరా? అనే ప్రశ్నలు రాజకీయ విశ్లేషకుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.



# అన్నీ తానై... అంతా తానై.. గెలుపులో బండి మార్క్

కరీంనగర్, మార్చి 11, (వాయిస్ టుడే)

రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు వచ్చాయి. అవి అందరూ ఓట్లేసే ఎన్నికలు కావు. చదువుకున్న వారు అదీ డిగ్రీ ఆపైన చదువుకున్న టీచర్లు, గ్రాడ్యుయేట్లు మాత్రమే ఓట్లేసే ఎన్నికలు. వారిని కన్వీన్స్ చేసి ఓట్లు వేయించుకోవడం అంత ఈజీ కాదు. అయినా బీజేపీ ముందుగానే అభ్యర్థులను ప్రకటించి రంగంలోకి దిగింది. ప్రకటించిన అభ్యర్థులు కొత్తవారు. నాలుగు జిల్లాల్లో ఉన్న ఆ పార్టీ క్యాడర్‌కి కూడా సుపరిచిత నేతలేం కాదు. అయినా ఆ ఇద్దరు విజయం సాధించారు. ఇప్పుడా విక్టరీపై విశ్లేషణలు జోరుగా సాగుతున్నాయి. ఆ విక్టరీ వెనక ఎవరున్నారు..? గెలుపుకు ఏయే అంశాలు దోహదపడ్డాయి..?ఉత్తర తెలంగాణలో కమలం వికసించింది. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను కైవసం చేసుకుని బీజేపీ తన సత్తా చాటింది. అటు టీచర్ల ఎమ్మెల్సీ ఇటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను తన ఖాతాలో వేసుకుని దూకుడు ప్రదర్శిస్తోంది. రెండు సీట్లను గెలుచుకోవడం కోసం పక్కా స్కెచ్‌తో రంగంలోకి దిగి ప్రత్యర్థులను మట్టి కరిపించారు కమలనాథులు.. అందరికంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించింది బీజేపీ.. పట్టభద్రుల స్థానానికి సంగారెడ్డి జిల్లాకు చెందిన చిన్నమైల్ అంజిరెడ్డిని.. ఉపాధ్యాయ నియోజకవర్గానికి ప్రైవేట్ విద్యాసంస్థల అధినేత మల్క కొమురయ్యలను ఖరారు చేసింది.ఆ ఇద్దరు అభ్యర్థులు కూడా అటు పార్టీలో పెద్ద పేరున్న నేతలేం కాదు. ఇటు ప్రజల్లో పలుకుబడి కూడా అంతంత మాత్రమే. అయితే క్యాండేట్‌లను ప్రకటించడమే ఆలస్యం క్యాంపేయినింగ్ స్టార్ట్ చేసింది కాషాయ పార్టీ. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే అభ్యర్థులు ప్రచారం ప్రారంభించడం ప్లస్ పాయింట్‌గా మారింది.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ బరిలోకి దిగకపోవడంతో అధికార కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా పోరు మారింది. దాంతో రెండు పార్టీలు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.బీజేపీ నాయకత్వం మొత్తం రంగంలోకి దిగి తమదైన శైలిలో ప్రచారాన్ని హోరెత్తించింది. ఉత్తర తెలంగాణలో జరిగిన ఎన్నికలను డీల్ చేసేందుకు అటు సంఘ్ పరివార్, ఇటు బీజేపీ క్యాడర్‌ను ఫీల్డ్‌లోకి దించి ఎక్కడిక్కడ బాధ్యతలను అప్పగించారు. ముందుగా పార్టీ క్యాడర్‌తో మీటింగ్‌లు నిర్వహించి. ఎన్నికల్లో గెలుపు ఆవశ్యకతను చెప్పి వారిని సమాయాత్తం చేశారు. క్యాడర్‌ను మోటివేట్ చేసే బాధ్యతల్ని పార్టీలోని ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తీసుకున్నారు.క్యాడర్‌కు శిక్షణ పూర్తికాగానే ఓటర్లను కలిసే కార్యక్రమానికి రూపకల్పన చేసి క్షేత్రస్థాయి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ వ్యవహారాలు అన్నీ చక్కదిద్దే బాధ్యతతో పాటు, ప్రచారాన్ని లీడ్ చేసారు కేంద్రమంత్రి బండి సంజయ్.. 25మందికి, 50మంది ఓటర్లకు ఒకరు చొప్పున పచ్చీస్ ప్రభారీ, పచాస్ ప్రభారీలను ఇన్చార్జులుగా నియమించి వారిని మానిటర్ చేసే పనిని సైతం సంజయ్ స్వయంగా చేపట్టారంటే బీజేపీ ఈ ఎన్నికలను ఎంత చాలెంజ్‌గా తీసుకుందో అర్థం చేసుకోవచ్చు.పచ్చీస్ ప్రభారీలతో కేంద్రమంత్రి నిత్యం మాట్లాడుతూ వారిని ఉత్తేజపరచడమే కాకుండా వారితో భారీ సమావేశాలను సైతం ఏర్పాటు చేసారు. కాంగ్రెస్ పార్టీ బహిరంగసభలను నిర్వహించి సీఎం రేవంత్‌తో ప్రసంగింప చేస్తే బీజేపీ రూట్ మార్చి ఇంచార్జిలతో సమావేశాలను నిర్వహించింది. ఆ ఇంచార్జ్‌లు ఒక్కొక్క ఓటరును కనీసం రెండ్రోజులకు ఓసారి కలిసేలా ప్లాన్ చేశారు. బీజేపీ తమకు ఉన్న అన్ని వనరులను ఉపయోగించి పట్టభద్రులకు, టీచర్లకు ఉన్న సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేసింది.వారి సమస్యలు తెలుసుకుని గత ప్రభుత్వం.. ప్రస్తుతం ప్రభుత్వం తీరును ఎండగడుతూ ప్రచారం సాగించింది. క్యాంపెయినింగ్ బాధ్యత అంతా తన భుజాలపై వేసుకున్న సంజయ్. తమ పార్టీ వివిధ సమస్యలపై పోరాడిన తీరును.. 317 జీవో.. నిరుద్యోగుల సమస్యలపై గతంలో చేసిన కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగడం బాగా కలిసి వచ్చింది. పైగా బీజేపీకి ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో ఏడుగురు ఈ స్థానం పరిధిలోనే ఉండటం. ఎంపీల్లో నలుగురు ఇక్కడే ఉండటం ప్లస్ పాయింట్‌గా మారింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు దాదాపు నెల రోజుల పాటు ఇతర పనులను పక్కనబెట్టి ఎమ్మెల్సీ పనిలోనే ఉండటం బాగా కలిసి వచ్చిందని చెప్పాలి.



# వారసుల కోసం ఆరాటం

వరంగల్, మార్చి 11, (వాయిస్ టుడే)

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు, జనగామ డీసీసీ పీఠంపై ఎవరికి దక్కుతుందనేది హాట్ టాపిక్‌గా మారింది. ములుగు జిల్లా అధ్యక్ష పదవి రేసులో మంత్రి సీతక్క కుమారుడు సూర్య, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్ష రేసులో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అత్త ఝాన్సీ రెడ్డి ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీరెడ్డికి ఎలాంటి పదవి లేకపోవడంతో నియోజకవర్గంలో ప్రొటోకాల్ సమస్య వస్తుందట.ములుగు జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం పైడాకుల అశోక్ ఉన్నారు. ఆయన జడ్పీ చైర్మన్ కుర్చీలో కూర్చోవాలని తెగ ఆరాట పడుతున్నాడట. మంత్రి సీతక్కకు కూడా తన మదిలో మాట చెప్పేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా అధ్యక్ష పగ్గాలు సీతక్క కుమారుడు సూర్యకు ఇస్తారనే చర్చ జరుగుతుంది. ఇక జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో ప్రస్తుతం కొమ్మూరి ప్రతాపరెడ్డి కొనసాగుతున్నారు. వరస వైఫల్యాలు, పార్టీలో ఆయనపై తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో అక్కడ బలమైన నేతకు డీసీసీ పగ్గాలు ఇవ్వాలని అధినాయకత్వం భావిస్తుందట. హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం..వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కొనసాగుతున్నారు. 2010 నుంచి 14 సంవత్సరాల పాటు కంటిన్యూగా డీసీసీ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. ఈ సారి పార్టీ పగ్గాలు వేరే వాళ్ల చేతిలో పెట్టాలని నాయిని కోరుతున్నారట. పనిలో పనిగా తన మదిలో ఉన్న రెండు పేర్లను అధిష్టానం పెద్దల చెవిలో వేశారట. ఇక వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ కొనసాగుతున్నారు. మంత్రి కొండా సురేఖతో సఖ్యత లేకపోవడంతో ఎర్రబెల్లి స్వర్ణను స్థానంలో మరొకరిని నియమిస్తారని టాక్ వినిపిస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీసీసీ ప్రెసిడెంట్‌గా ప్రకాష్ రెడ్డి ఉన్నారు. ఆయన ఇప్పుడు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. దీంతో అతడి స్థానంలో కొత్తవ్యక్తిని డీసీసీ అధ్యక్షుడి కుర్చీలో కూర్చోబెట్టాలని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లుగా చర్చ జరుగుతుంది. మార్పు కచ్చితంగా ఉంటుందని భావిస్తున్న నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఇక్కడ నిర్ణయాత్మక పాత్ర పోషించే అవకాశం ఉంది. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం భరత్ చంద్రారెడ్డి కొనసాగుతున్నారు. ఈయన స్థానంలో కొత్త వ్యక్తికి అవకాశం కల్పిస్తారనే చర్చ జరుగుతోంది. ఇక్కడ సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డితో పాటు, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, మహబూబాబాద్ MLA మురళీనాయక్ నిర్ణయం కీలకం కానుంది.నామినేటెడ్ పదవులపై నేతల ఆశలు సన్నగిల్లుతున్నాయట. అందుకే కనీసం పార్టీ పదవులతోనైనా సర్దిపెట్టుకోవాలని భావిస్తున్నారట.

ముఖ్యంగా డీసీసీ పీఠంపైనే ఎక్కువ మంది దృష్టి పెట్టినట్లుగా తెలుస్తుంది. ఓరుగల్లు కాంగ్రెస్ నేతల వారసులు, అనుచరుల ఆశలు ఎంతవరకు నెరవేరుతాయో చూడాలి మరి.



# 42 మంది అధికారులపై క్రిమినల్ కేసులు?

(మొదటి పేజీ తరువాయి)

ఈ నివేదికలో నిర్ధారించి వారిపైకూడా చర్యలు తీసుకోవాలని సిఫారసు చేస్తూ.. విజిలెన్స్ విభాగం సిద్ధంచేసిన నివేదికను రాష్ట్ర విజిలెన్స్ కమిషన్‌కు, అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి అందించినట్టు తెలుస్తుంది. 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు, అవకతవకలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖ ఈఎన్సీ కార్యాలయం నుంచి మొదలుకుని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని, అక్కడి కార్యాలయాలు, అధికారులు, సిబ్బంది, అలాగే నిర్మాణ పనులు చేసిన సంస్థల కార్యాలయాలు, అధికారులను అప్పటి విజిలెన్స్ విభాగం డీజీ రాజీవ్రతన్ నేతృత్వంలో బృందం సునిశితంగా విచారించింది. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లోని కీలకమైన పత్రాలు, రికార్డులు, దస్త్రాలనుకూడా విజిలెన్స్ బృందం స్వాధీనం చేసుకుంది. అయితే ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరంపై న్యాయ విచారణకు నిర్ణయం తీసుకుని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ డీజీ రాజీవ్రతన్ అకస్మాత్తుగా మరణించడంతో విచారణ దాదాపుగా నిలిచిపోయిందనే చెప్పవచ్చు. పైగా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ ప్రారంభించడంతో విజిలెన్స్ విచారణ, నివేదికపై ఆసక్తి తగ్గింది. ఒకేసారి సమాంతరంగా అటు న్యాయ విచారణ, ఇటు విజిలెన్స్ విచారణ సరికాదనే ఆలోచనతో విజిలెన్స్ విచారణ పూర్తిగా మందగించింది.

**ఎట్టకేలకు నివేదిక..:** విజిలెన్స్ డీజీ సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీవ్రతన్ హఠాన్మరణం తరువాత కొంత కాలంగా కాళేశ్వరంపై విచారణలో స్తబ్దత ఏర్పడినప్పటికీ.. విజిలెన్స్ విచారణ నివేదిక తనకు అందించాలని పలుమార్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి, నీటిపారుదల శాఖకు, విజిలెన్స్ డీజీకికూడా లేఖలు రాశారు. ఈ నేపథ్యంలోనే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రస్తుత డీజీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరంపై శాఖాపరంగా చేసిన విచారణలో వెల్లడైన అంశాలు, అధికారులు, సిబ్బంది రాబట్టిన సమాచారాన్ని, అలాగే రికార్డులు, ఫైళ్లను పరిశీలించిన పిదప అనుబంధ పత్రాలతో కలిసి సుమారు 2500 పైగా పేజీలతో నివేదికను సిద్ధంచేసి విజిలెన్స్ కమిషన్‌తోపాటు, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఈనెల మొదటి వారంలో అందించినట్టు విశ్వసనీయంగా అందిన సమాచారం.

## కింది నుంచిపై వరకు..

ఈ నివేదికలో పొందుపర్చిన సిఫారసుల్లో.. చాలా కీలకమైనవి ఉన్నట్టుగా తెలు స్తుంది. సుమారు 42 మంది ఇంజనీరింగు (నీటి పారుదల శాఖ) అధికారులతోపాటు.. పలువురు ఐఏఎస్, ఇతర ఉన్నతాధికారుల ప్రమేయాన్నికూడా ఈ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నట్టు తెలుస్తుంది. ఇంజనీరింగు విభాగంలోని అధికారులు, సిబ్బందిపై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసిన విజిలెన్స్ శాఖ.. ఐఏఎస్, ఇతర ఉన్నతాధికారులపైకూడా చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసినట్టుగా తెలుస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ అవినీతి, అక్రమాలు, అవకతవకల్లో భాగస్వాములైన కింది నుంచి పైస్థాయి వరకు అధికారులందరి పాత్రను విజిలెన్స్ శాఖ ఈ నివేదికలో వెల్లడించినట్టుగా సమాచారం.

**సర్వే నుంచే..:** విజిలెన్స్ శాఖ ఇచ్చిన నివేదికలో కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన సర్వే నుంచి మొదలుకుని, 2023 నవంబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వరకు అన్ని కోణాల్లోనూ సేకరించిన సమాచారాన్ని ఇందులో పొందుపర్చినట్టు తెలుస్తుంది. విజిలెన్స్ విచారణ సందర్భంగా సర్వేకూడా తప్పుల తడకగా కొనసాగిన వైనాన్నికూడా ఇందులో స్పష్టంగా పేర్కొన్నట్టు తెలుస్తుంది. ఈ సర్వేలోనూ పాల్గొన్న అధికారులు, సిబ్బంది పాత్రనుకూడా ఈ నివేదికలో పొందుపర్చినట్టు, బాధ్యులుగా గుర్తించి వారిపై చర్యలకుకూడా సిఫారసు చేసినట్టు సమాచారం. అలాగే మేడిగడ్డ బ్యారేజీతోపాటు ప్రాజెక్టు నిర్మాణంలో పాల్గొన్న ఇంజనీర్లు, అధికారులు, సిబ్బంది, కార్యాలయం నుంచి, అలాగే నిర్మాణ సంస్థల నుంచి వచ్చిన సమాచారం, దస్త్రాలు, రికార్డుల పరిశీలనలో వెల్లడైన అవకతవకలనుకూడా ఈ నివేదికలో పొందుపర్చినట్టు తెలుస్తుంది. ఈ సందర్భంగా అవకతవకలకు బాధ్యులనుకూడా గుర్తించి వారిపై చర్యలకు సిఫారసు చేసినట్టుగా సమాచారం. దీనితోపాటు కాళేశ్వరం ప్రాజెక్టు ముఖ్యంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్వహణలో లోటుపాట్లు, అధికారులు, సిబ్బంది పాత్రలనుకూడా ఈ నివేదికలో పొందుపర్చి, బాధ్యులపై చర్యలకు చేసినట్టు తెలుస్తుంది.

## త్వరలో జస్టిస్ ఘోష్ కమిషన్ చేతికి..

ఇదిలా ఉండగా.. కాళేశ్వరం అవినీతిపై ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చాలా వేగంగా నడుస్తోంది. ఇప్పటికే ఈఎన్సీ నుంచి మొ దలుకుని ఐఏఎస్‌ల వరకు అధికారు లు, ఇంజనీర్లను కమిషన్ విచారించింది. ఈ నేపథ్యంలోనే తమకన్నా ముందుగా విచారణ చేసిన విజిలెన్స్ నివేదికను పంపించాలని పలుమార్లు కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రా సింది. ఈ విజిలెన్స్ నివేదికలో పొందుపర్చిన అంశాలను ఆధారంగా చేసుకు ని, మరింత కట్టుదిట్టంగా న్యాయ విచారణను ముగించి, బాధ్యులను తేల్చాల నే ఆలోచనతో కమిషన్ ఉన్నట్టుగా తెలుస్తుంది. తాజాగా విజిలెన్స్ విచారణ అటు విజిలెన్స్ కమిషన్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా చేరిన నేపథ్యంలో.. త్వరలోనే ప్రభుత్వం నుంచి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కుకూడా ఈ నివేదిక అందే అవకాశం స్పష్టంగా ఉంది. ఈ నివేదిక రావడంతోనే.. మరింత వేగంగా కమిషన్ కాళేశ్వరంపై విచారణను ముగించే అవకాశం ఉంది.

# పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పటాన్చెరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ప్రోటెం చైర్మన్ వి. గీతా భూపాల్ రెడ్డి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి ,మాజీ మహబూబాబాద్ ఎం.పీ. మలోత్ కవిత, తెలంగాణ రాష్ట్ర మాజీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సుమిత్ర ఆనంద్ ,జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి , 111 వ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి పలువురు ప్రముఖులు**

**వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రముఖ మహిళలను గౌరవించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్......**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు మంగళవారం నాడు డివిజన్ పరిధిలోని %+ఎవీజ% మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేక అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ప్రోటెం చైర్మన్ వి. గీత భూపాల్ రెడ్డి ,నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి ,మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ తేజ ఆధ్వర్యంలో అలాగే యురోకిడ్స్ పాఠశాల ప్రిన్సిపల్ మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాల ద్వారా మహిళా సాధికారత, ఈ సమాజంలో స్త్రీ యొక్క ప్రాముఖ్యతను కళ్లకు కట్టినట్లుగా చూపించారు. అనంతరం వివిధ ప్రముఖ రంగాలలో తమ అద్భుత సేవలను అందిస్తున్న పలువురు మహిళలకు ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ప్రత్యేకంగా సన్మానించి గౌరవించడం జరిగింది.

డివిజన్ పరిధిలోని మహిళలు ఈ సందర్భంగా మాట్లాడుతూ పటాన్చెరు డివిజన్ పరిధిలోని మహిళలందరికీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నివేళలా, అన్ని రకాలుగా అండదండగా నిలుస్తున్నారని అన్నారు. ఏ ఉపాధి లేని మహిళలకు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ అందించి అలాగే తన సొంత నిధులతో కుట్టు మిషన్లు కూడా అందజేసి తమ కుటుంబాన్ని పోషించుకునే సామర్థ్యాన్ని మహిళలకు అందజేసారని తెలిపారు. ప్రతి విషయానికి పురుషుల మీద ఆధారపడకుండా తమ పిల్లలను స్కూలు వద్ద దింపడం నుండి ఇంటి పనుల నిమిత్తం బయటికి వెళ్లే పనులు దాకా సులువుగా చేసుకునే లాగా కార్పోరేటర్ తన సొంత నిధులతో మహిళలకు స్కూటీలను అందజేసి మహిళల స్వశక్తిని బలపరిచారని కొనియాడారు.

ఈ సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి ,మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ హయంలో కెసిఆర్ పేదింటి ఆడపిల్లల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం పేరుతో లక్ష రూపాయలు అందజేశారని, గర్భవతిగా ఉన్న చెల్లెమ్మలకు పౌష్టికాహార లోపం రాకుండా న్యూట్రిషన్ కిట్లు అలాగే ప్రసవం అనంతరం పసిబిడ్డలకు కానుకగా కేసీఆర్ కిట్లు అందజేసి మహిళలకు పెద్దపీట వేశారని తెలియజేశారు. అదే బాటలో మన బి.ఆర్.ఎస్ నాయకులు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కూడా తన డివిజన్ పరిధిలోని మహిళలకు అన్ని రకాలుగా అండగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు.

కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ మహిళ సాధికారతను ప్రోత్సహిస్తూ, వారి స్వశక్తిని పెంపొందించేలా మహిళలను ప్రత్యేకంగా ఆదరించాల్సిన అవసరం ఎంతో ఉందని మన మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్, కే.టీ.ఆర్ ప్రజల మనిషి హరీష్ రావు ద్వారా ప్రోత్సాహం పొంది తన డివిజన్ పరిధిలోని మహిళలకు అన్ని రకాలుగా మద్దతునిస్తూ,అండగా నిలవడం జరుగుతుందని తెలిపారు.

పేద మహిళల స్వయం ఉపాధి కొరకు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమం మంచి సత్ఫలితాలను ఇచ్చిందని అన్నారు.

ఉచిత స్కూటీల పంపిణీ ద్వారా మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా తమ పనులు తాము చక్కబెట్టుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అప్పుడూ,ఇప్పుడు,ఎప్పటికీ ప్రజల క్షేమం కోరుకునేది, మహిళా పక్షపాతం ప్రభుత్వం కేవలం బి.ఆర్.ఎస్ పార్టీ మాత్రమేనని ఈ విషయాన్ని ప్రజలందరూ దృష్టిలో పెట్టుకోవాలని కార్పొరేటర్ కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ శంకర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, జిన్నారం మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్, గుమ్మడిదల మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి,మాజీ జడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు పృధ్వీరాజ్, అమీన్పూర్ మాజీ కౌన్సిలర్ కవిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఖానాపూర్ నీనా చంద్రశేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ లీడర్, రమా సంజీవరెడ్డి, జిన్నారం బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాయి కోటి రాజేష్, బి.ఆర్ఎస్ నాయకులు సునీత రాజేష్ , పలువురు నాయకులు,బి.ఆర్.ఎస్ కార్యకర్తలు జై శ్రీ ,కుమార్ యాదవ్ పద్మ మల్లేష్, ఆస్మా బేగం, అజ్మీర్ బేగం గారు,డివిజన్ పరిధిలోని ప్రజలు పాల్గొనడం జరిగింది.



## మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళలతో కలిసి స్టెప్పులేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

మార్చి 11, కంటోన్మెంట్, (వాయిస్ టుడే ప్రతినిధి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో లీ ప్యాలెస్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి చేరుకొని నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ నృత్యం చేస్తూ అందరిలో ఉత్సాహం నింపారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి మిషన్ కింద మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలకు కంటోన్మెంట్ లోని మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓయూ హాస్టల్ మెస్ భోజనంలో బ్లేడ్



సికింద్రాబాద్, మార్చి 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : ఓయూ హాస్టల్ల లోని మెస్సుల్లో ఆహారం నాణ్యత కొరవడిందని నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థులు పలుమార్లు రోడ్డెక్కి ధర్నాలు నిర్వహించినా, ఆందోళనలు చేసినా అధికారుల తీసుకున్న చర్యలు మాత్రం శూన్యంగానే వున్నాయి. అధికారుల నిఘా వైఫల్యం వల్ల సంబంధిత సిబ్బంది బాధ్యతల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్న సంఘటన లు అనేకమార్లు ఎదురు పడుతున్నాయి.. అన్నంలో కూరల్లో పురుగుల మాట విన్నాం కానీ ఏకంగా బ్లేడ్ లే వస్తున్నా సంఘటన ఓయూలో నీ మెస్ లో చోటుచేసుకుంది. ఓయూలోని న్యూ గోదావరి హాస్టల్లో చోటు చేసుకున్న సంఘటనే ఇందుకు సాక్షం. సోమవారం రోజు రాత్రి హాస్టల్లో మెస్లో విద్యార్థులు భోజనం చేస్తుండగా ఓ విద్యార్థి అన్నంలో బ్లేడు కనిపించింది. దీంతో సదరు విద్యార్తి ఒక్కసారిగా కంగుతినీ వెంటనే తోటి విద్యార్థులకు చూపించగా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నంలో బ్లేడు వస్తున్నా ఇంత నిర్లక్ష్యమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బ్లేడు అనుకోకుండా నోట్లోకి వెల్లి ఉంటే వారి పరిస్థితి ఏమై ఉండేదని, అధికారులు నిర్లక్ష్యం వేడి నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు రోడ్డు పై బైఠాయించారు.

# కార్యకర్తలే పార్టీకి బలం..



**ప్రతి కార్యకర్తకు అండగా నిలబడదాం...**

**గ్రామ స్థాయిలో నాయకులుగా తయారు చేద్దాం..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం...**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం..**

**ప్రతి వాడను అభివృద్ధి చేద్దాం..**

**పెండింగ్ పనుల వివరాలు తీసుకొని రండి..**

**అసెంబ్లీ పూర్తికాగానే అభివృద్ధి పనులకు ఎస్డిఎఫ్ నిధులు..**

**అభివృద్ధికి ప్రభుత్వ యంత్రాంగమంత సహకరించేలా చర్యలు..**

**మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్..**

**మినిస్టర్ క్వార్టర్స్ లో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం..**

**హాజరైన నీలం మధు ముదిరాజ్..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : కార్యకర్తలే పార్టీకి బలం అని ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రులు దామోదర రాజనర్సింహ కొండా సురేఖ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. మంగళవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు,సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు ఇరువురు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం విరివిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రతి వాడలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సేకరించి తీసుకురావాలని కోరారు. అసెంబ్లీ పూర్తవుగానే ఎస్డిఎఫ్ నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు.

అభివృద్ధి కార్యక్రమాల పనులను కార్యకర్తలకే కేటాయించేలా ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని ప్రతి నాయకుడు కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు అవకాశాలు కల్పించి వారిని నాయకులుగా తయారు చేయాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో కి తీసుకెళ్తే ప్రజల మద్దతు లభించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

### – నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మార్చ్ 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి 2వ డివిజన్ ప్రగతి నగర్ ప్రెసిడెంట్ సురగణి వీరబాబు పెద్దనాన్న వీరాస్వామి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 4,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 4,00,000/- (నాలుగు లక్షల రూపాయలు ) సీఎంర్ఫ్ - లోక్ మంజూరి పత్రాలను వీరబాబు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ 1వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు రాజి రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు, ప్రశాంత్ రెడ్డి, షఫీ, సురేందర్, శివ కుమార్, మల్లేష్, మొహ్మద్ పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం

### కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...ప్రజా సంక్షేమమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### కొలుకుల శశికళ జగన్

కుత్బుల్లాపూర్ మార్చ్ 11(వాయిస్ టుడే): మహిళలు రాజకీయంగా ,ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని లిజగద్గిరిగుట్ట డివిజన్ బి ఆర్ ఎస్ మహిళా నాయకురాలు కొలుకుల శశికళ జగన్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి లోని కన్యక పరమేశ్వరి ఆలయంలోని కమిటీ హాల్ లో స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఆమె సన్మానించారు. అనంతరం లికొలుకుల శశికళ జగన్ మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో పోటీపడాలన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు అన్ని రంగాలలో రాణించడానికి ప్రోత్సహించింది అన్నారు. ఈ లికార్యక్రమంలో .ఐసీడీసీ. ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీదేవి. ఇండియన్ బ్యాంక్ మేనేజర్. ఉషారాణి. టీజీ బ్యాంక్. రఘునందన్ రావు. హరిప్రియ. Co కిషోర్ కుమార్. డివిజన్. మహిళ నాయకురాలు. వరమ్మ. సువర్ణ. కొలుకుల జ్యోతి. శాంతి హైమావతి.. పద్మ. మంజుల. శోభారాణి. ఝాన్సీ. మాధవి. సుజాత.లక్ష్మి. జ్యోతి. తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బాసటగా నిలవడం అభినందనీయం

**పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా 13 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు 5 లక్ష ల 21 వేల రూపాయల చెక్కుల పంపిణీ**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంబీబీఎస్ సీటు సాధించిన వారికి ఫీజు చెల్లించడం నిజంగా అభినదనీయం అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి ని అభినందించారు.

# సాంకేతిక పురోగతి కోసం గీతం-పైటెక్ వ్యూహాత్మక భాగస్వామ్యం



## మహిళా హక్కులను సాధించుకుంటాం

**తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ కోలా జనార్ధన్**

**నిర్మల మహిళా పరవతి సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ అవార్డు ప్రధానోత్సవం**

సికింద్రాబాద్ మార్చ్ 11 వాయిస్ టుడే ప్రతినిధి: వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో దేశంలో మహిళల హక్కులను సాధించుకుంటామని తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ కోలా జనార్ధన్ అన్నారు. హక్కుల కోసం దేశవ్యాప్తంగా మహిళలను చైతన్యం చేసి పోరాటం చేస్తామని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్మల మహిళా పరపతి సంఘం ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కోలా జనార్ధన్, పి ఎన్ మూర్తి, బాలసుబ్రమణ్యం, వంగాల బాలరాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తూ సమాజానికి సేవ చేస్తున్న పలువురు మహిళలకు వీరనారి చాకలి ఐలమ్మ అవార్డ్స్ ను ప్రధానం చేశారు. అనంతరం జనార్ధన్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశంలో ఇంకా మహిళలపై అగత్యాలు ఈర్షలు ద్వేషాలు పెంచుకోవడం సరికాదన్నారు. మహిళలతోనే కుటుంబం నుంచి దేశం వరకు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి సంస్థ, కార్యాలయాల్లో మహిళలు పనిచేస్తున్నారని, ఇంకా అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ శేషారెడ్డి, సంజీవరావు, లయన్ బాబు మిరియం, సతీష్, నిర్మల మహిళా పరపతి సంఘం వ్యవస్థాపకులు మహేష్, అధ్యక్షురాలు మహేష్ నిర్మల, చిన్ని దేవేందర్ రెడ్డి, ఏ ఎస్ శ్రీనివాస్, మేడిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కవాడిగూడలో పర్యటించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

సికింద్రాబాద్ మార్చి 11 వాయిస్ టుడే ప్రతినిధి: నియోజకవర్గ పరిధిలోని ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి మంగళవారం రోజు ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ తన నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్లోని ఆర్య సమాజ్ వీధిలో పర్యటించారు. ఆయనతో పాటుగా వాటర్ వర్క్స్ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా బస్తివాసులు ఎమ్మెల్యే కు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రోడ్డు మరమత్తులు డ్రైనేజ్ సమస్యలు వీధిలైట్ల సమస్యలు, వాటర్ లో ప్రెషర్ సమస్య మొదలగు వాటి గూర్చి తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు సమస్యలు వెంటనే పరిష్కరించి పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు జయసింహ, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, సానం చంద్రశేఖర్ గౌడ్, శ్రీహరి, ప్రవీణ్, రూప, మంజుల, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, వాటర్ వర్క్స్ డిజిఎం కార్తీక్ రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, లైన్మెన్ కృష్ణ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## వేసవికాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్**

కూకట్‌పల్లి, మార్చ్ 11(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసా పేట డివిజన్ పరిధిలోని జనతా నగర్ లో ఉన్న వాటర్ వర్క్స్ వాటర్ ట్యాంక్ నుండి నీటి అమ్మకం చేత. మూసాపేట్ డివిజన్ లో ఉన్న బస్తీ వాసులకు నీటి ఇక్కట్లు ఏర్పడుతున్నాయని, మూసాపేట్ బస్తీ వాసుల నీటి కొరత తీరెంత వరకు నీటి అమ్మకం జరుగొద్దంటూ గేటుకు తాళం వేసిన స్థానిక మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం మొదలు కానే లేదు అప్పుడే బస్తీలలో నీటి కొరత ఏర్పడుతుందని, బస్తీ వాసుల నీటి సమస్యలు తీర్చేందుకు ఇలాంటి పరిష్కారం ఆలోచించకుండా వాటర్ వర్క్స్ అధికారులు ఉన్న నీటిని గెజిటెడ్ కమ్యూనిటీలకు అమ్ముకుంటున్నారని వాపోయారు, ప్రజలందరూ సమానమని చెప్పుకునే మీరు మరి బస్తీ వాసులకు నీటి సమస్య ఎందుకు వస్తుందని వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రకాష్ ను నిలదీశారు. రెండు మూడు రోజుల నుండే నీటి సమస్యను చెప్తున్న అధికారులు, మరి నెలల కొద్ది ఏ రకంగా మారిందని అడిగితే వారి వద్ద సమాధానం లేదన్నారు, చిన్నాచితకా పనులు చేస్తూ జీవనం కొనసాగించే బస్తీ వాసులకు మీరే ప్రామాణికమైనప్పుడు అదే అందించ లేనప్పుడు మీరేం పని చేస్తున్నారని వారిని నిలదీశారు, మా మూసాపేట్ డివిజన్ బస్తీలలో నీటి సమస్య తీరేంతవరకు ఏ ఏరియా కు నీటిని పంపించేది లేదంటూ గేటుకు తాళం వేశాను అన్నారు. అధికారులు నాపైన కేసులు పెట్టుకోవడమే తప్ప చేసేది ఏం లేదని, నా డివిజన్ ప్రజల కోసం ఎన్ని కేసులైనా నా పైన వేసుకుంటానని కానీ నా ప్రజల్ని ఏ రకంగా ఇబ్బంది పెట్టిన అధికారులను ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షులు జానకి, డివిజన్ ఉపాధ్యక్షులు అబ్బాస్, రాజేశ్వరి, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

### అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసిన రెండు సంస్థల ప్రతినిధులు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు: హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, బెంగళూరులోని పైటెక్ ఎంబెడెడ్ సిస్టమ్స్ తో అధికారికంగా అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఇది విద్యా సహకారం, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలను పెంపొందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ఒప్పందంపై మంగళవారం రెండు సంస్థల కీలక ప్రతినిధులు- గీతం ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, పైటెక్ డైరెక్టర్-సేల్స్ అరుణ్ కుమార్, మార్కెటింగ్ చీఫ్ మురగన్ రంగనాథన్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా 'ఎంబెడెడ్ సిస్టమ్స్ అండ్ ఇండస్ట్రీ 4.0'పై దృష్టి సారించే రెండు రోజుల విద్యార్థుల కార్యశాలను కూడా వారు ప్రారంభించారు.

అరుణ్ కుమార్ తన ప్రసంగంలో, విద్యారంగం, పరిశ్రమ మధ్య అంతరాన్ని తగ్గించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఈ భాగస్వామ్యం ద్వారా విద్యలో స్పష్టత, సాంకేతికత యొక్క ఆచరణాత్మక అనువర్తనాన్ని పెంచడానికి తాము చేతులు కలుపుతున్నట్టు చెప్పారు. వర్ధమాన ఇంజనీర్లను ప్రోత్సహించడం, వారి వ్యవస్థాపక ప్రయత్నాలలో మద్దతు ఇవ్వడం తమ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఒక అవగాహన ఒప్పందమే కాదని, దీని ద్వారా విద్యార్థులను ఆవిష్కరణ, శ్రేష్ఠత వైపు నడిపిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి ఈ అవగాహనపై హర్షాన్ని వ్యక్తంచేస్తూ, ఇది కేవలం అధికారిక ఒప్పందం కంటే ఎక్కువగా ఉండేలా చూసుకోవడంతో పాటు, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు- అన్ని స్థాయిలలో దీనిని అమలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఈ భాగస్వామ్యం ఈఈసీఈ విభాగంలోనే కాకుండా గీతంలోని అన్ని విభాగాలలో పరిశోధన సంస్కృతిని మారుస్తుందని అభిలషించారు. బీ.టెక్. విద్యార్థులకు ప్రాజెక్టులు, ఎం.టెక్. విద్యార్థులకు పరిశోధనా పనిలో మద్దతు ఇవ్వడానికి పైటెక్ సిద్ధంగా ఉందని ప్రొఫెసర్ శాస్త్రి వెల్లడించారు. ఇది విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే, సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆచరణాత్మక అనువర్తనంతో అనుసంధానించే ప్రత్యక్ష, పనిచేసే అవగాహనా ఒప్పందంగా ప్రొఫెసర్ డీ.ఎస్.రావు అభివర్ణించారు. జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలని, పరిశ్రమ పురోగతికి తగ్గట్టుగా ఎదగాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.

తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి స్వాగత వచనాలతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ అవగాహన మేరకు, పైటెక్ గీతంలో ఒక సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ను ఏర్పాటు చేస్తుందని, ఇది శిక్షణ కార్యక్రమాలు, ఇంటర్న్ షిప్ అవకాశాలు, ఎంబెడెడ్ సిస్టమ్ లలో పరిశోధనకు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు ప్రొఫెసర్ పి.త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ భాగస్వామ్యం గీతంలో విద్యా అనుభవాన్ని మెరుగుపరచడం, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతకు తగ్గట్టు అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానంతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.



## టీ పీ సీ సీ చీఫ్‌ను కలిసిన ఎమ్మెల్సీలు

ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ , సీపీఐ నూతన ఎమ్మెల్సీ అభ్యర్థులు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి, నెల్లికంటి సత్యంలు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్సీలను సన్మానించిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థులతో కలిసి లంచ్ (భోజనం) చేసిన టీపీసీసీ చీఫ్..నూతన ఎమ్మెల్సీలకు దిశ, దశ నిర్దేశించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్..ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ఎండగట్టి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచారం చేయడంలో ముందుండాలని ఆయన సూచించారు. సీపీఐ మిత్రపక్షంగా సంపూర్ణ సహకారం అందించామని ఇదే మైత్రి కొనసాగాలని ఆయన సీపీఐ నాయకులకు సూచించారు.

## అదుపుతప్పిన ప్రయాణం.. విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టిన కారు

**ఒకరి మృతి.. ఐదుగురికి గాయాలు**

నార్సింగి: కళాశాలకు వెళ్లి చదువుకోవాల్సిన ఇంజినీరింగ్ విద్యార్థులు బయట తిరుగుడుకు అలవాటుపడి అదుపు తప్పారు. కారులో వేగంగా వెళ్తూ రోడ్డు పక్కన విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నార్సింగి ఠాణా పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై మురళీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేటలోని మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ) కళాశాలలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీకర్(18), హేమసాయి, వివేక్, సృజన్, కార్తికేయ, హర్షలు కారులో మధ్యాహ్నం 2.30 గంటలకు కోకాపేట మూవీటవర్స్ ప్రాంతంలోని నియోపోలిస్ రోడ్డులో అతివేగంగా ప్రయాణిస్తూ అదుపుతప్పి రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టారు. ఈ ఘటనలో కారు నడుపుతున్న శ్రీకర్ తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే మరణించగా మిగతా ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు క్షతగాత్రులను గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి



తండ్రి మురళీమోహన్ స్థిరాస్తి వ్యాపారి. శ్రీకర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ లేనట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కళాశాలకు వచ్చిన ఈ ఆరుగురు విద్యార్థులు తరగతులకు హాజరుకాకుండా బయటే తిరిగినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి.

**తల్లి చనిపోవడంతో ముభావంగా..**

శ్రీకర్ తల్లి కొంతకాలం క్రితం అనారోగ్యంతో కన్నుమూయడంతో అతడు తరగతి గదిలో ముభావంగా, నిశ్శబ్దంగా ఉండేవాడు. అతడి పరిస్థితి గమనించిన అధ్యాపకులు ఒకసారి ప్రశ్నించగా తల్లి చనిపోయిన విషయం తెలిపినట్లు తెలిసింది. చదువులో ర్యాంకర్ అని, ఓపెన్ కేటగిరీలో కళాశాలలో సీటు దక్కించుకున్నట్లు కళాశాల వర్గాలు వెల్లడించాయి.

## మహిళలపై హింసను నిలువరిద్దాం.. వారిని ఎదగనిద్దాం.. ప్రోత్సహిద్దాం.. హక్కులను కాపాడుదాం.. రక్షణగా నిలబడుదాం

### టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం – కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం



కూకట్‌పల్లి, మార్చ్ 11(వాయిస్ టుడే): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం, కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం ఖైత్లాపూర్ లోని చీర్స్ ఫౌండేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పిల్లలకి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుంది అని చెప్పిన.. కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదన్నారు. "శక్తి స్వరూపిణి స్త్రీ.. బహుకృత రూపిణి స్త్రీ.. బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు. తల్లిగా తోబుట్టువుగా భార్యగా బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి అని తెలిపారు. మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదని తెలియజేశారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని అది సత్యమన్నారు స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయని తెలిపారు. మానవ జాతికి మహిళ ఒక వరం. మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు. శ్రీమతి ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ పరిశుభ్రత జీవన విధానం కావాలన్నారు. యుక్త వయస్సు ప్రారంభంలో ఉన్న బాలికలు తమ శరీరంలో జరుగుతున్న మార్పులను గుర్తించి, వాటి పట్ల అవగాహనా పెంచుకోవాలన్నారు. ఉత్తమ ఆహారపు అలవాట్లు, చక్కటి నిద్ర మానసిక ఆర్యోగనిస్తాయన్నారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదు..అంతరిక్షంలోనూ విహరిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణలోనూ మేము సైతం అంటూ బాధ్యతలు తీసుకుని, విజయవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలు, వ్యవసాయం, వైద్యం, విద్య, రాజకీయం.. ఇలా ఏ రంగమైనా ఆకాశమేహద్దుగా మహిళలు దూసుకుపోతున్నారని తెలియజేసారు. యువత ఆకర్షణలతో పేడదోరణి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, గురువులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చాలని తెలిపారు. ఆరోగ్యమైన పౌరులు దేశప్రగతికి కీలకమన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా ఉపాధక్షురాళ్లు జ్యోతి, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రామగాల్ల రమాదేవి, సంధ్య, డివిజన్ ల అధ్యక్షురాళ్లు మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, విజయలక్ష్మి, యమున రాధ, గుండా జ్యోతి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసీ డైరెక్టర్స్ అరుణ్ గౌడ్, నరేష్, పవన్, మహిళా సీనియర్ నాయకురాళ్లు బండి సుధ, కైలా, కల్పన, నాగ శిరీష, రామేశ్వరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి

- వేటా సంస్థ సేవలు స్ఫూర్తిదాయకం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




వాయిస్ టుడే తొర్రూరు మార్చి 11: మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.ఉమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని నాంచారి మదూరు గ్రామ శివారు రెడ్డి గార్డెన్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మహిళలకు లాటరీ ద్వారా బహుమతులు అందజేశారు.పలు రంగాలకు చెందిన ప్రభుత్వ మహిళ ఉద్యోగులు వైద్యాధికారి డాక్టర్ మీరాజ్, మహిళా ఎస్సై ఝాన్సీ, ఉపాధ్యాయురాలు ఉమాదేవి, న్యాయవాది మౌనిక లను జ్ఞాపిక అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తుందని,మహిళలను దృష్టిలో ఉంచుకునే రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించిందని గుర్తు చేశారు.

సృష్టిలోనే మహిళా శక్తి గొప్పదని, మహిళలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల నిర్వహణ, మహిళా శక్తి ద్వారా స్వయం సహాయ సంఘాలకు 150 అద్దె బస్సుల నిర్వహణ పథకాలను అమలు చేస్తుందన్నారు.మహిళా సంఘాల ద్వారా 4,000మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. మహిళల పేరు మీద సుమారు 40లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు.మహిళా సాధికారత కోసం వేటా సంస్థ 2018 నుంచి చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు.

అమెరికాలో మొదలైన సేవలు తెలంగాణకు విస్తరించడం గర్వకారణమని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో మహిళా ఎమ్మెల్యేగా ఉండటం కొందరికి మింగుడు పడడం లేదని, మహిళా అని, చిన్న వయస్సు అని తక్కువ అంచనా వేస్తే బొక్క బోర్లా పడటం ఖాయమని ప్రతిపక్ష నేతలకు స్పష్టం చేశారు.

వేటా అధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ...వేటా సంస్థ సేవలను తెలంగాణలో ప్రారంభిస్తున్నామని,అమెరికా నుంచి తెలంగాణ వరకు మహిళల అభివృద్ధి ధ్యేయంగా సంస్థ పనిచేస్తుందన్నారు.నియోజకవర్గంలోని మహిళలకు ఆర్థిక స్థిరత్వం కల్పించేందుకు, స్వయం ఉపాధి అవకాశాలు పొందే విధంగా ప్రోత్సహించేందుకు సంస్థ కృషి చేస్తుందన్నారు. మహిళల అభ్యున్నతికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ లు లావుడియా మంజుల భాస్కర్, నల్ల అండాలు, తొర్రూరు, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,తార, మండలాల మహిళా అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,మునిత, దేవేంద్ర, మన్నెమ్మ, శ్రీ వర్ణ, మాలతి, రవళి, మహిళ నాయకురాలు దొంగరి రేవతి, వెలుగు మహేశ్వరి, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలీలకు సీఎం రేవంత్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### పద్మశాలి సంఘం నేతల డిమాండ్

కరీంనగర్, మార్చి 11 (వాయిస్ టుడే): హైదరాబాదులో ఇటీవల అఖిలభారత పద్మశాలి సంఘం,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలీలను అవమానపరిచే విధంగా చేనేత మగ్గంపై కాళ్ళకు షూ వేసుకుని కూర్చోవడం పద్మశాలీల మనోభావాలను దెబ్బతీశాయని పద్మశాలి రాష్ట్ర నాయకుడు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌరస్తా వద్ద చేనేత మగ్గంను పసుపు నీళ్లతో శుద్ధిచేసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆడిచర్ల రాజు మాట్లాడుతూ పద్మశాలిల మనోభావాలను దెబ్బతీసిన సీఎం రేవంత్ రెడ్డి తమ కులస్తులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి కులస్తులం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.అలాగే పద్మశాలి చేనేతలకు రైతు భీమా తరహాలో చేనేత భీమా సౌకర్యం కల్పించి, సిఎం ప్రకటించిన రుణమాఫీ వెంటనే అమలు అయ్యే విధంగా జీఓ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం, ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనేయులు,కోశాధికారి గజవెల్లి కనకయ్య, ఉపాధ్యక్షులు తేళ్ల చంద్రశేఖర్,ఎలిగేటి శ్రీనివాస్,దుబాల శ్రీనివాస్, గుంజేంటి శివకుమార్, ఘర్దస్ సతీష్,రాష్ట్ర నాయకుడు అడిచెర్ల శ్రీనివాస్,మాసం గణేష్, ఏలిగేటి శ్రీనివాస్, కమలాకర్ మామడాల ప్రభాకర్,సొల్లేటి శుభాష్, దుస సుధాకర్, కొండ రాజు,రాజేశం, చామనపల్లి పద్మశాలి సంఘం కార్యదర్శి దుడం శ్రీనివాస్,పద్మశాలి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానకొండూర్ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ.200 కోట్లు మంజూరు: ఎమ్మెల్యే కవ్వంపల్లి వెల్లడి



మానకొండూరు, మార్చి 11 (వాయిస్ టుడే):యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మానకొండూరు నియోజకవర్గం పరిధిలోని యాదవుల పల్లిలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ప్రెసిడెంట్ స్కూలుతో సహా రాష్ట్రవ్యాప్తంగా 55 స్కూళ్లకు రూ.11,000 కోట్లు మంజూరు చేసింది.ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ ఉత్తర్వులు చేసినట్టుగా మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు.55 అసెంబ్లీ నియోజకవర్గా ల్లో ఏర్పాటు కానున్న సమీకృత గురుకులాల నిర్మాణం కోసం ఒక్కో స్కూల్ కి రూ. 200 కోట్ల చొప్పున నిధులు మంజూరయ్యాయి. నియోజకవర్గానికి ఒక్కొక్కటి చొప్పున మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 119 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం కాగా,ఇందులో తొలివిడతగా 55 నియోజక వర్గాల్లో గురుకులాల నిర్మాణం చేపట్టింది.వీటిలో అడ్మినిస్ట్రేష్ బ్లాక్, అకాడమిక్ బ్లాక్,స్టాఫ్ క్వార్టర్స్,లైబ్రరీ,క్రీడా ప్రాంగణం,బాలురు, బాలికల హాస్టల్ బ్లాకులు నిర్మిస్తారు. బోధన,బోధనేతర సిబ్బందికి కూడా నివాస సముదాయాలు ఇందులో ఉంటాయి.ఒక్కో భవనంతి నిర్మాణానికి రూ.135 కోట్లు ఇతరత్రా అవసరాలు, పన్నుల కోసం అదనంగా రూ.65కోట్లు వెరసి రూ.200 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయించింది.మానకొండూర్ (యాదవులపల్లి) యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లు మంజూరు చేస్తూఉత్తర్వులు జారీ చేయడంపై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. నిధుల మంజూరుకు దసరా చర్యలు తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వం పేద పిల్లలకు విద్యను దూరం చేసే ప్రయత్నం చేసిందని,రాష్ట్రంలో 5 వేల ప్రభుత్వ పాఠశాలలను మూతపడటం ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.బీఆర్ఎస్ పాలనకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు నడుం బిగించిందని, అందులో భాగంగానే యంగ్ ఇండియా ఇండిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలు చేపట్టిందని ఆయన వివరించారు.

# గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో సొమ్ము కేంద్రానిదైతే రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుంది

**అభివృద్ధి పనుల పేరిట, ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, బూటకపు మాటలతో కాంగ్రెస్ నేటికీ ప్రజలను మోసం చేస్తుంది**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



వీణవంక, మార్చి 11 (వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నేడు గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గ్రామాలకు ఈజీఎస్ నిధులే నేడు పెద్దదిక్కుగా మారాయని,గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి నిర్మాణం కోసం కేంద్రం సొమ్ము కేటాయిస్తుంటే,రాష్ట్ర ప్రభుత్వం ఈజీఎస్ పనులు తమ ఘనత అన్నట్టు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ కాంగ్రెస్ సోకులు పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు.వీణవంక మండలంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన పలు పనులను గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థలను, ముఖ్యంగా గ్రామ పంచాయతీలను ఉత్సవ విగ్రహాల కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని ఆయన దుయ్యబట్టారు. భారతదేశంలో స్థానిక సంస్థలకు, గ్రామ పంచాయతీలకు ప్రజా ప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుతో నేడు అనేక గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని , గ్రామ పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు.కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హామీ పనులే నేడు గ్రామాలకు శరణ్యంగా మారాయన్నారు. ఉపాధి హామీ పనులతోనే గ్రామాల్లో రహదారులు,డ్రైనేజీలు, వీధి దీపాలు, మరుగుదొడ్లు , డంపు యార్డ్,పల్లె ప్రకృతి వనాలు,స్మశాన వాటికలు లాంటివి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయన్నారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అడ్డగోలుగా హామీలిచ్చి, ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ నేడు మళ్లీ గ్రామ ప్రజలను మోసం చేయడానికి అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న అంతర్గత రహదారులు , ఇతర పనులను కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిగా చిత్రీకరించుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడానికి సిగ్గుండాలన్నారు. గ్రామాల్లో మండలాల్లో అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పిదాలను,మోసాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతినిత్యం అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో వీణవంక భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి, గౌడుగు వినోద్, శ్రీనివాస్ యాదవ్, దాసరి భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ కొండల్ రెడ్డి, ముత్యాల రవీందర్,తిరుమల్,మారం తిరుపతిరెడ్డి,హరీష్,ఉట్ల కుమార్,మహంకాళి శ్రీనివాస్,పోలువదలు, బూత్ అధ్యక్షులు కర్రె నాని, మోటం శ్రీనివాస్,పూదరి అనిల్,కర్ర రమణారెడ్డి, కొలిపాక శ్రీనివాస్,గూడపు శివ,ప్రశాంత్,రాజు పాల్గొన్నారు.



## ఇంటి పన్ను చెల్లించి నగర అభివృద్ధిలో పాలుపంచుకోండి

### 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చ్ 11: వరంగల్ తూర్పు నియోజకవర్గం 32 డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి మంగళవారం నాడు డివిజన్ లో ఇంటి పన్నులు వసూలు చేయడానికి గాను మున్సిపల్ బిల్ కలెక్టర్ ప్రేమ్, వార్డ్ ఆఫీసర్ రాజేశ్వరీ తో కలిసి తిరిగి ఇంటి పన్నులు వసూలు చేయడంలో వారికీ సహకరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ కి సమానంగా వరంగల్ అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని నగర అభివృద్ధిలో తమ వంతుగా పాలుపంచుకోవాలని ప్రతి ఒక్కరు సకాలంలో ఇంటి పన్ను చెల్లించి మున్సిపాల్ అధికారుల కు సహకరించాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు బిల్ కలెక్టర్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.




## టీజీబి ఆధ్వర్యంలో డిజిటల్ లావాదేవీలపై అవగాహన సదస్సు

కరీంనగర్, మార్చి 11 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని నాకా చౌరస్తా లోని ఎస్ఆర్ డిజి స్కూల్ లో డిజిటల్ పేమెంట్స్ అవగాహన వారోత్సవాలు 2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ద్వారా అందించే పలు పథకాలు,సేవలు, నగదు రహిత లావాదేవీలు, ఎటిఎం,సామాజిక భద్రత పథకాలు,డిజిటల్ లావాదేవీల పద్ధతులతో పాటు,సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు,బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై వివరించారు.ఈ సమావేశంలో టిజిబి కరీంనగర్ శాఖ చీఫ్ మేనేజర్ రవిశంకర్,కార్యక్రమ నిర్వహకులు మెరుగు ప్రవీణ్,ఎస్ ఆర్ డిజి స్కూల్ జోనల్ ఇంచార్జి శశిధర్, ప్రిన్సిపాల్ మానస, ఐటి మేనేజర్ మురళి, శ్రీనివాస్, బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గురి రక్తదానం

కరీంనగర్, మార్చి 11 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆపదలో ముగ్గురు రక్తదానం చేసి ఆదుకున్నట్లు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపికృష్ణ తెలిపారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన మహమ్మద్ రజాక్ (43) గుండెకు ఆపరేషన్ నిమిత్తం స్థానిక మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆపదలో మూడు యూనిట్ల"బి" పాజిటివ్ రక్తం అవసరమై ఫౌండేషన్ ను సంప్రదించగా వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల కామర్స్ అధ్యాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి బి. మహేష్ 7వ సారి రక్తదానం చేయగా ఆయనతోపాటు కళాశాలకు చెందిన బిబిఏ రెండవ సంవత్సరం విద్యార్థులు ఏ. సాయి స్వరూప్ మరియు బి. మహేష్ రక్తదానంతో ఆదుకున్నారు.ఈ సందర్భంగా రక్తదానంతో ప్రాణదాతలుగా నిలిచిన అధ్యాపకుడు మరియు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఆసరా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపికృష్ణ,సభ్యులు కే సతీష్ కుమార్,కోలగాని శ్రీనివాస్, జి తిరుపతి,కళాశాల ఏసిఓ బి.సంపత్ కుమార్,ఏవో బి.శ్రావణ్ కుమార్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## ట్రాన్స్ఫార్మర్ అధిక లోడ్ వల్ల విద్యుత్ మోటార్లు దగ్ధం

### నీరు అందక పంటలు నాశనం



బోయినపల్లి, మార్చి 11 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ అధిక లోడ్ వల్ల విద్యుత్ మోటార్లు కలిపోయి పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని వెంటనే ఇంకొక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని మండల విద్యుత్తు అధికారులను కలిసి రైతులు వేడుకున్నారు. మల్లాపూర్ లో వరితో పాటు మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని అదనపు ట్రాన్స్ఫార్మర్ బిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు ఎ. వెంకటరావు,కె.రాజి రెడ్డి,ఎ. నాగరాజు, ఇ లచయ్య, ఎ నాగయ్య, లక్ష్మయ్య, లింగారెడ్డి,మహేష్,ఏ రాజు పాల్గొన్నారు.రెండు రోజులలో సమస్యను పరిష్కరిస్తాం మండల సెస్ ఏఈ ప్రశాంత్ ప్రస్తుతం పంటలు ఎండిపోకుండా ఉండడానికి రెండు రోజులలో అదనపు ట్రాన్స్ఫారం ఏర్పాటు చేస్తామని రైతులు ఐధైర్య పడవద్దని శాశ్వత పరిష్కారానికి స్థలం ఏర్పాటు చేశామని ఏఈ తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 12 మార్చి 2025



## గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో సహపంక్తి భోజనం చేసిన సుడా చైర్మన్

**ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచడం వల్లే పౌష్టికాహారం అందించగలుగుతున్నాం**

**ప్రిన్సిపాల్ నాణ్యత విషయంలో రాజీ పడొద్దు**

**కాంట్రాక్టర్ లాభాపేక్ష లేకుండా నాణ్యమైన సరకులు అందించాలి**

**కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్,మార్చి11 (వాయిస్ టుడే):నగరంలోని మహాత్మా జ్యోతిబాపూలే బలహీన వర్గాల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థినులతో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు. ముందుగా వంటశాలలోని సరుకులను పరిశీలించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెస్ చార్జీలు పెంచడం వల్ల పౌష్టికాహారం అందించగలుగుచున్నామని గతంలో ఇటువంటి పరిస్థితి ఉండేది కాదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.భోజనం చేస్తూ విద్యార్థినులతో మెనూ పాటిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ నాణ్యత విషయంలో రాజీ పడొద్దని కాంట్రాక్టర్ సరఫరా చేసే సరుకులు నాణ్యతతో ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని నరేందర్ రెడ్డి సూచించారు. చిన్న చిన్న లోపాలు గుర్తించామని వాటన్నిటిని సరిచేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన మెనూను నాణ్యతతో అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మెండి చంద్రశేఖర్,మిరాజ్, జిల్లా ఎస్సీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్య, పెద్దిగారి తిరుపతి,కొట్టె ప్రభాకర్,కీర్తి కుమార్,అష్రఫ్ ఖురేషి,రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## మృతుడి భార్యకు గాయత్రి బ్యాంక్ చెక్కు అందజేత

తిమ్మాపూర్, మార్చి 11 (వాయిస్ టుడే): రోడ్డు ప్రమాదంలో మరణించిన కరీంనగర్ గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడు కెన్నరసారం తిరుపతి సతీమణి వెంకటలక్ష్మికి లక్ష రూపాయల భీమా మొత్తాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు.కేశవపట్నం గ్రామానికి చెందిన తిరుపతి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా,నామిని అయిన అతని భార్య వెంకటలక్ష్మికి ఎల్ఎండి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ గొట్టె అశోక్, సీనియర్ ఆఫీసర్ వేముల విష్ణువర్ధన్,జూనియర్ ఆఫీసర్ ఉల్లంగుల అనిల్, బ్యాంకు అడ్వకేట్ కొరిమి ప్రవీణ్ కుమార్, కేశవపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొడిసల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



## నర్సరీ మరియు ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ శ్రీధర్ స్వామి

ముదిగొండ మండలం మార్చి 11 వాయిస్ టుడే బీ ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం పండ్రేగుపల్లి తదితర గ్రామాల్లో నర్సరీ మరియు పశువుల షెడ్ ను ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీలో భాగంగా ఎంపీడీఓ శ్రీధర్ స్వామి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ లకు పలు సూచనలు చేశారు అనంతరం ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించి, పనుల్లో లోపాలు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అలాగే ఉపాధి హామీ కూలీల హాజరు, చెల్లించిన నగదు లెక్కలను పరిశీలించారు. ఉపాధి కూలీలు ఎక్కువగా హాజరయ్యేలా చూడాలని అన్నారు అలాగే ప్రతి ఒక మొక్క బ్రతికేలా చర్యలు తీసుకోవాలని నాణ్యమైన మట్టిని వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీల సెక్రటరీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ డే సందర్భంగా ఖమ్మం నెహ్రూ యువ కేంద్ర మరియు ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

ముదిగొండ మండలం మార్చి 11 వాయిస్ టుడే : ఖమ్మం నెహ్రూ యువ కేంద్ర మరియు ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో ముదిగొండ మండల పరిధిలోని వల్లభి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో సైన్స్ డే నిర్వహించి ర్యాలీ నిర్వహించి సైన్స్ యొక్క గొప్పతనాన్ని వివరించడం జరిగింది యువతి యువకులకు ఎస్సే రైటింగ్ మరియు సైన్స్ ఫెర్ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ హెచ్ఎం పి. శోభ, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతామాల పాపయ్య సైన్స్ టీచర్స్ విద్య, మధు,రమేష్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ ప్రభుత్వ కుట్రలను ప్రతిఘటించండి

ఖమ్మం, మార్చి 11 ( వాయిస్ టుడే): దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా దేశ సమైక్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధముగా, భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలోని విద్యారంగం పట్ల రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయడమేనని జాతీయ నాయకులు అజాద్, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.డి.ఎస్.యు. వెంకటేష్ విమర్శించారు.

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని కాకతీయ యూనివర్సిటీ సబ్ క్యాంపస్ నందు యూ జి సి నూతన ముసాయదా 2020 ను వ్యతిరేకంగా విశ్వవిద్యాలయాల స్వయంప్రతి ప్రత్తి కాపాడుకుందాం అనే అంశంపై లక్ష్మణ్ అధ్యక్షతన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యవక్తలు అజాద్, వెంకటేష్ మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం దేశంలోని విద్యావేత్తలను, మేధావును, ప్రజాస్వామిక వాదులను, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండా ఏకపక్షంగా విద్యారంగంలో దేశ వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక సంస్కరణలకు పూకుంటున్నది. రాష్ట్రాల సమైక్యత స్ఫూర్తిని దెబ్బతీసేటువంటి విధంగా యు జి సి డ్రాఫ్ట్ 2025 ఉందన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నల్లో విద్యా కాషాయీకరణే ధ్యేయంగా, దేశ లౌకిక వ్యవస్థ విచ్ఛిన్నమే లక్ష్యంగా దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని దెబ్బతీసే కుట్రపూరిత చర్యలకు ఒడిగడుతున్నదన్నారు.



నూతన జాతీయ విద్యా విధానం 2020, యూజీసీ నూతన ముసాయిదా 2025 తీసుకువచ్చి విద్యార్థుల్లో కుల,

మత తత్వాలతో కూడిన మూఢత్వ భావాలను పెంపొందిస్తూ, ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక, మానవీయ లక్షణాలను సమాధి చేయచూస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యుజిసి నూతన ముసాయిదా రాష్ట్ర యూనివర్సిటీల మనుగడను, స్వయం ప్రతిపత్తిని ప్రశ్నార్థకంగా మార్చుతున్నది. విశ్వవియాలయాల్లోని వైస్ ఛాన్సలర్ (వి.సి)ల నియామక ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వాలకు, సెర్చ్ కమిటీలకు సంబంధం లేకుండానే రాష్ట్ర గవర్నర్లకు అప్పగించటం, విద్యారంగం పట్ల ఏమాత్రం బోధన అనుభవం లేని వారిని, వివిధ రంగాల్లోని బడా కార్పొరేట్ పారిశ్రామిక వ్యాపారవేత్తలను వి.సి లుగా నియమించుకునే వెసులుబాటును నూతన ముసాయిదాలో పొందుపరచడం తీవ్ర అభ్యంతరకరం అన్నారు. ఇలాంటి సంస్కరణలు విశ్వవిద్యాలయాలను క్రమంగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు కుట్రపూరితంగా కట్టబెట్టే చర్యలేనన్నారు.

మోడీ ప్రభుత్వం దేశంలోని విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ,నాణ్యమైన బోధన పరిశోధనలకు సరిపడ నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నది.

మరోవైపు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా, గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా ,యువతకు ఉద్యోగా నోటిఫికేషన్లు వేయకుండా, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీని పూర్తిగా విస్మరించింది. కాబట్టి విశ్వ విద్యాలయాలను కుట్రపూరితంగా నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను విద్యార్థి లోకం సంఘటితంగా ప్రతిఘటించి, విశ్వవిద్యాలయాల స్వయంప్రతి పత్తిని కాపాడుకోవాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు సందీప్, నసీర్, భారత్, ప్రియాంక, అఖిల, సింధు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం

ఖమ్మం బ్యూరో , మార్చి 11 ( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లా లో మిర్చి బోర్డు ఏర్పాటు కు చొరవ చూపాలి అని, మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని కోరుతూ మంగళవారం వైరా మండలం పుణ్యపురం గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లు శుకుస్తాపన కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస రెడ్డి గారికి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఖమ్మం జిల్లా లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి కి వివరించారు, ఖమ్మం జిల్లా లో 80 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని, గత రెండు సీజన్లో మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12, 13 వేల రూపాయలు ధర మాత్రమే రైతులు పొందుతూ ఉన్నారు అని అన్నారు.మిర్చి ఎగుమతులు , దేశీయ అవసరాలు, నూతన వంగడాలు పై తెగుళ్ల వైరస్ ల పై పరిశోధనలు సమగ్ర విధానం కోసం దేశంలో అత్యధిక విస్తీర్ణంలో మిర్చి సాగు అవుతు నాణ్యమైన మిర్చి దిగుబడులు సాధించిన ఖమ్మం జిల్లా లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు వైరా మండలం లో సన్న రకాల ధాన్యం బోనస్ 3000 మంది రైతులకు 9 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉందని ఖమ్మం జిల్లా లో 23,345, మంది రైతులకు 65 కోట్ల రూపాయలు పెండింగ్ ఉందని వివరించారు, రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది అన్నారు, రైతు భరోసా అలస్యం అవుతుంది అని అన్నారు ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు పరిధిలో,ఇతర ప్రాజెక్టులు పరిధిలో వారబంధి ఎత్తివేసిన ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగు నీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడాలి అని విజ్ఞప్తి చేశారు. సిరిపురం పుణ్యపురం కుర్నవల్లి లింక్ రోడ్డు బిటి రోడ్డు చేయాలని కోరారు. మంత్రి పోంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారం చేయుటకు తనవంతు ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు,సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు,కట్టా దుర్గయ్య, చలపతి రెడ్డి,అయిలూరి శేషు రెడ్డి,వడ్లమూడి మధు, అమరనేని కృష్ణ, మాడపాటి రాజేష్, రైతులు పాల్గొన్నారు.

**మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర**

## వరిలో ఆశిస్తున్న కంకి నల్లి, మానుపండు తెగులు నివారణపై రైతులకు అవగాహన



ముదిగొండ మండలం మార్చి 11 వాయిస్ టుడే : ప్రస్తుతం వరిలో ఆశిస్తున్న కంకి నల్లి, మానుపండు తెగులు గుర్తింపు వాటి నివారణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర మంగళవారం మాధాపురం రైతువేదిక లో రైతులకు చెప్పడం జరిగింది కంకి నల్లి ఇవి ఆశించిన ఆకులపై పసుపు వర్ణపు చారలు ఏర్పడి క్రమేపి ఆకు తొడిమల లోపల, ఆకు ఈనెలపై మరియు ఆకు తొడిమలపై నల్లటిమచ్చలు ఏర్పడతాయి. గింజలపై నల్లటి మచ్చలు ఏర్పడి పాలుపోసుకోక తాలు గింజలుగా అవుతాయని. పురుగు నష్ట లక్షణాలు గుర్తించిన వెంటనే 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి అలాగే మానుపండు తెగులు వచ్చే అవకాశం ఉన్నందునమను పండు తెగులు పుష్పించే దశలో ఆశిస్తుంది. అండాశయంలో శిలీంధ్రం పెరుగుదల వల్ల పసుపుపచ్చరంగు ముద్దగా అభివృద్ధి చెంది, ఆకుపచ్చరంగు లోకి మారి చివరకు నల్లబడిపోతుంది. గింజ స్థానంలో శిలీంధ్ర బీజ సముదాయం ఏర్పడును మాను పండు తెగులు ఎక్కువగా పొట్ట దశ మరియు పూత దశలో గాలిలో ఎక్కువ తేమ శాతం ఉన్న, మంచు లేదా మబ్బులతో కూడిన వర్షపు జల్లులు తెగులు సోకడానికి అనుకూలం. పొట్ట దశలో మరియు వెన్నులు పైకి వచ్చు దశలో సాయం కాలపు సమయాల్లో పిచికారి చేయాలి. అలాగే వివిధ సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించడం జరిగింది ఆయిల్ పామ్ సాగు వల్ల లాభాల గురించి రైతులకు వివరించడం జరిగింది ఎన్ఎస్పి నీళ్ల రాకుండా ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేయాలని రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్ ముదిగొండ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రఘు, మౌనిక, నాగుల్ మీరా, హిందూ భవాని, లిఖిత, పవన్ కళ్యాణ్ రమేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలి

**భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)**

**రౌండ్ టేబుల్ సమావేశం**

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 11 :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఉర్సు గుట్ట ఎస్ఎఫ్ఐ ఆఫీసులో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అధ్యక్షతన ప్రజా సంఘాలు సామాజిక సంఘాలు యువజన సంఘాలు, కార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ , వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సి ఎచ్.రంగయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆరురి కుమార్, సిఐటియు నాయకులు సింగారబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వల్లదాసి దుర్గయ్య, %యూ×యూఔఖ% జిల్లా అధ్యక్షుడు నమ్మిన స్వామి, హాజరై నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏడాది విద్యారంగానికి నిధులు కేటాయించకుండా పాలకులు తీవ్ర అన్యాయం చేస్తున్నారనీ,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్యారంగం కీలకం అని చెప్పిన కెసిఆర్ తన పదేళ్ళ పాలనలో విద్యారంగాన్ని తీవ్ర విధ్వంసంచేశారన్నారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి హామీని ఇచ్చింది. కానీ తను ఇచ్చిన హామీని అమలు చేయలేదు.

మన రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలను, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా అభివృద్ధి చేస్తామని ప్రకటనలు గుప్పించిన పాలకులు రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతానికి నిధులు ఇవ్వడం లేదు. 2014లో 10.89 శాతం నిధులు ఇచ్చిన గత ప్రభుత్వం 2023-24 వచ్చే నాటికి 6.57 శాతం నిధులు మాత్రమే కేటాయించి



రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నిర్లక్షం చేస్తున్నారు. ప్రభుత్వ బడులలో ఇప్పటికి మూడు వంతల పాఠశాలలో సరైన "సౌకర్యాలు లేవు. త్రాగునీరు, ఆడుకోవడాని మైదానాలు, క్రీడా పరికరాలు లేవు. కంప్యూటర్ విద్య మిద్యగా ఉంది. 20 శాతం పాఠశాలలో ఆడపిల్లలకు మూత్రశాలలు లేవు. మధ్యాహ్న భోజనం, ఎజెన్సీ ప్రాంత పాఠశాల విద్య అభివృధి, ఉచిత పుస్తకాలు పంపిణీ, ప్రహారీ గోడల నిర్మాణం, అదనపు తరగతులకు కనీసం నిధులు కేటాయించడం లేదు. పాఠశాల విద్య అభివృద్ధి కోసం భారీ నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అభివృధి కోసం ఉన్నత విద్యకోసం తగిన నిధులు ఇవ్వడం లేదు. ప్రభుత్వ యూనివర్సిటీలకు కేవలం అభివృధి చేయడానికి 5వేల కోట్లు నిధులు అవసరం అవుతాయి. కాలం చెల్లిన హాస్టల్స్, మెస్లు, డార్మెటరీలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లైబ్రరీలు, పరిశోధనల కోసం నిధులు ఇవ్వడం లేదు. ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు, నూతన గురుకులాల నిర్మాణం, నియోజన వర్గానికి ఒక్క పాలిటెక్నిక్లలు ఇస్తామని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు ఏర్పాటు చేస్తామని గొప్పలు చెప్పిన కనీసం నిధులు కేటాయించలేదు.

అద్దె బవనాలలో నడుస్తున్న గురుకులాలలో విద్యార్థులు తరగతి గది, వసతి గది ఒక్కటే కావడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయకపోవడం వల్ల ఆకలితో విద్యనభ్యసిస్తున్న పరిస్థితి ఉంది. అదే విధంగా గత 13 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో, వసతి గృహాలలో మైనర్ రిపేర్స్ చేయకపోగా, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లైట్స్, ఫ్యాన్, మరుగుదొడ్లు, ట్రంక్ పెట్టెలు, ప్లేట్స్, గ్లాస్లు, దుప్పట్లు, దోమ తెరలు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, విశాలమైన తరగతులు లేక,అరకొర మౌలిక వసతులలో నెట్టుకు వస్తున పరిస్థితి రాష్ట్రంలో ఉంది. అదేవిధంగా ఖాళీగా ఉన్న వాచ్మెన్, అటెండర్, కామాటి, కూక్, స్కావెంజన్ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల విద్యార్థులే పని చేస్తున్నా పరిస్థితి నెలకొన్నది. రాష్ట్రంలో గత 6 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవటం వల్ల స్కాలర్షిప్ మీద ఆధారపడి ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ప్రభుత్వం సకాలంలో బకాయిలు విడుదల చేయకపోవడం వలన చదువు మధ్యలో ఆపేసి రోజు వారీ కూళీలుగా మారుతున్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు తమ సర్టిఫికేట్స్ ఇవ్వకుండా వేధిస్తున్నారు. కొన్ని చోట్ల ప్రైవేట్ యాజమాన్యాలు కూడా తమ సిబ్బదికి జీతాలు చెల్లించలేక కళాశాలలను మూసివేతకు ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర యూనివర్సిటీలకు సరిపోయే నిధులు లేక వర్సిటీలలో వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులు అనేక ఇబ్బందుల పడుతున్నారు. అదే విధంగా ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయకుండా డిపార్ట్మెంట్స్ మూత పడుతున్న పరిస్థితి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి కావాలంటే కొఠారి కమిషన్ ప్రకారం 30శాతం నిధులు కేటాయించాలి.

# అవినీతినికి పాల్పడితే చర్యలు తప్పవు





**ప్రజా ప్రతినిధులు, అధికారులు డబ్బులు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు**

**ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే సహించేది లేదు**

**మార్చి నెలాఖరులోగా ప్రతి పని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి**

**వేసవి తాపం ఎక్కడ కనిపించకుండా చూసుకోవాలి**

**సమీక్షల ప్రతి అంశంపై క్షేత్ర స్థాయి పరిశీలన అవసరం**

**మున్సిపల్ కార్పొరేషన్ ప్రక్షాళన తప్పనిసరి**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ, వాయిస్ టుడే: బడ్జెట్ చివరి మాసం, కొత్త బడ్జెట్ ప్రవేశపెట్టే క్రమంలో నియోజవర్గ పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను ప్రారంబించాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం కుడా కార్యాలయంలో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజవర్గ సమీక్ష సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగల వెంకట్రామ్ రెడ్డి, కమిషన్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి ఎమ్మెల్యే సమీక్షించారు. నగరంలో పెండింగ్‌లలో ఉన్న పనులను త్వరితగతిన ప్రారంభించాలని, స్మార్ట్ సిటి నిధుల ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. రోడ్డు విస్తరణ, భద్రకాళి అభివృద్ధిలో ఇళ్లు కోల్పోతున్న వారికి రెండు పడకల ఇళ్లు ఇచ్చేలా చూడాలని కోరారు. నిజమైన అర్హులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి బండ్ పనులు 75% జరిగిందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

### వేసవికాలం ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి..

వేసవికాలం సమీపించిన సమయంలో నగరంలోని ప్రజలకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మూతబడిన బోర్లను వెంటనే మరమత్తులు చేయాలని, అవసరం ఉన్న ప్రాంతాల్లో కొత్త బోర్లకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. వేసవితాపం తీర్చేందుకు మూడు నెలలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలకు నియోజవర్గంలో ఉన్న 24 ప్రధాన పార్కులలో మరమత్తులు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ మరియు కుడా అధికారులు ఉద్యానవనం శాఖ అధికారులు సమిష్టిగా నగరంలో మొక్కల పెంపకం, పచ్చదనం పై నూతన ఒరవడికి నాంది పలకాలని కోరారు. చాలా చోట్ల మొక్కలు నాటాల్సిన ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాటు చేయడం వల్ల మొక్కల పెరుగుదల లేదని అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ప్రక్షాళన చేయాలని, అవినీతికి పాల్పడుతున్న అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు అవినీతికి పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సమీక్షలో చేపట్టిన అంశాల పట్ల అధికారులు కింది స్థాయి ఉద్యోగులతో క్షేత్ర స్థాయిలో పరిశీలించండి అని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వరంగల్ నగర అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజా పాలన సాగించాలని ఎమ్మెల్యే నాయిని అన్నారు.

### అభివృద్ధి పనులపై సమీక్ష..

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో అభివృద్ధి పనులను పూర్తి చేయడంపై సమీక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ, కాజీపేట బస్ స్టేషన్ స్థలం కేటాయింపు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్లు శ్రీపాల్ రెడ్డి, బావ్ సింగ్, బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నవాబుపేటలో జాతరకు ముస్తాబైన శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం

**ఈనెల 12న పోచమ్మ బోనాలు**

**15న పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట, మహా అన్నప్రసాదం**

**జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిన ముదిరాజులు**



చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ఈనెల 12నుండి 16వరకు శ్రీపెద్దమ్మతల్లి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ, ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు. మంగళవారం సొసైటీ అధ్యక్షుడు గూళ్ల బాలయ్య, సంఘం అధ్యక్షుడు గూళ్ళ కనకయ్యలు మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగే పెద్దమ్మ తల్లి జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈనెల 12న పోచమ్మ తల్లికి బోనాలు,13,14న ఆలయం వద్ద హోమంతోపాటు తదితర పూజ కార్యక్రమాలుఉంటాయని చెప్పారు. 15న శనివారం ఉదయాన్నే అమ్మవారి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను మాధవానంద సరస్వతి స్వామి, జక్కి కృష్ణ అవధాని వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 15న సాయంత్రం పెద్దమ్మతల్లికి బోనాలు,16న జాతర ఓడి బియ్యం పోసుకునే కార్యక్రమాలు ఉంటాయని బాలయ్య, కనకయ్యలు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ముదిరాజులు కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. గ్రామ మాజీసర్పంచ్ కాంతాల నారాయణరెడ్డి పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం కోసం 9 గుంటల భూమి విరాళంగా అందజేశారని చెప్పారు. 9 గుంటల స్థలంలో దాదాపు 80లక్షల రూపాయలతో విశాలమైన స్థలంలో పెద్దమ్మతల్లి ఆలయాన్ని అన్ని హంగులతో నిర్మించినట్లు వారు వివరించారు. ఆలయ నిర్మాణం కోసం సహకరించిన భక్తులందరికీ, కుల సంఘం సభ్యులందరికీ ముదిరాజులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గూళ్ల బాలయ్య, సంఘం అధ్యక్షుడు గూళ్ళ కనకయ్య, ఉపాధ్యక్షులు గూళ్ల వెంకటేశం, కార్యదర్శి పిల్లి కొమురయ్య, డైరెక్టర్లు గూళ్ల రవి, పోలవేణి సంపత్, పిల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్, పిల్లి వేణు, గూళ్ల బాలయ్య, ముదిరాజ్ కులస్తులు హనుమద్ల సత్యనారాయణ, గుళ్ళ మధు తదితరులు ఉన్నారు. భవిష్యత్తులో పెద్దమ్మ తల్లి జాతరను మరింత పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ముదిరాజులు తెలిపారు.



## 50వేలకు తగ్గకుండా ముఖ్యమంత్రి సభను నిర్వహించాలి

**ఈ సభతో రాష్ట్రంలో నియోజకవర్గం పేరు మారుమోగాలి**

**నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో చూపించాలి**

**ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సభను విజయవంతం చేయాలి**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: 16వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక సందర్భంగా నిర్వహించనున్న భారీ భాహిరంగ సభ ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో చూపించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశాన్ని నిత్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఆయా గ్రామాల నుండి ఎంత మంది వస్తారు... వారికీ ఏర్పాటు చేయాల్సిన వాహనాల ఏర్పాటు పై నాయకులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి చేయని విధంగా 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చారని తెలిపారు. మన నియోజకవర్గంపై ప్రేమతో నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రికి ప్రతీ ఒక్కరూ కృతజ్ఞతలు తెలుపాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా 50వేల మందికి తగ్గకుండా సభ నిర్వహించాలని ఇందుకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత తీసుకోవాలని వెల్లడించారు. గ్రామాల నుండి మహిళలను ఎక్కువగా తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతీ ఒక్కరూ ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని కోరారు. కొంత మంది సభలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తారని అలాంటి వారిని గుర్తించి సభకు తీసుకురాకుండా గ్రామ నాయకులు చూసుకోవాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే ప్రతీ ఒక్కరూ సభను జయప్రదం చేయాలి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## డిజిటల్ లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ బాల నాగు**

గురుమామిడి (వాయిస్ టుడే): మండలంలోని ఇందుర్తి గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ డిజిటల్ సర్వీస్ పై ఆర్ ఎం బడుగు బాలనాగు డిజిటల్ లావాదేవులపై మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన కల్పించారు. ఆన్లైన్ ద్వారా బ్యాంకు పొదుపులు, విత్ డ్రా లు, ఫోన్ పే, గూగుల్ పే వంటి లావాదేవీల పై ఖాతాదారులకు వివరించారు. ప్రతి ఒక్కరూ ఏటీఎం మొబైల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల నుండి ఫోన్లు చేస్తూ బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని మీయొక్క పిన్ నెంబర్ చెప్పాలని ఫోన్ వస్తే అలాంటివి ఎవరూ కూడా నమ్మకూడదు అని బ్యాంకు నుండి ఖాతాదారులకి అలాంటి ఫోన్ కాల్స్ రావని తెలిపారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులు పెట్టుబడులు పెట్టాలని, నమ్మకమైన బ్యాంకుగా ప్రజల్లో గుర్తింపు పొందిందని అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో వ్యవసాయ మార్టిగేజ్ లోన్లతో పాటు హౌసింగ్ లోన్ కూడా ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంబి వి. వి కృష్ణ, ఇందుర్తి బ్రాంచ్ బ్యాంక్ మేనేజర్ అతుల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుమంత్ లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథరెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు, సిఏలు బుర్ర శోభ, కత్తి రమాదేవి, లక్ష్మి, బ్యాంక్ సిబ్బంది మహిళా సంఘ సభ్యులు, ఖాతాదారులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సామినేని హరిప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ముదిగొండ మండలం మార్చి 11 వాయిస్ టుడే : ముదిగొండ మండల మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి ఇటీవలే అకాల మరణం పొందగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సామినేని హరిప్రసాద్ ను కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు పొంగులేటి వెంట ఏసిపి తిరుపతి రెడ్డి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ గరిడే నరసింహారావు,తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, సీఐ మురళీ ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు, తుళ్ళూరు బ్రహ్మయ్య, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి ముదిగొండ మండల ఇన్చార్జి దేవరపల్లి ఆనంతరెడ్డి మరియు ముదిగొండ మండల నాయకులు, పొంగులేటి శ్రీనన్న అభిమానులు పాల్గొన్నారు.



## కళ్లుండి చూడలేని కాబోది హరీష్ రావు

**అబద్ధాన్ని నిజం చేయటంలో కేటిఆర్, హరీష్ దిట్ట..**

**సభ పేరుతో దొంగల బ్యాచ్ వస్తుంది**

**హరీష్‌రావు మాటలకు ఎమ్మెల్యే నాయిని సమాధానం**

హనుమకొండ, వాయిస్ టుడే: కళ్లుండి చూడలేని కాబోది మాజీ మంత్రి హరీష్ రావు అని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. ఉద్యమాల జిల్లా వరంగల్ సమైక్య జిల్లాను మీ రాజకీయ ఉనికికోసం 6 జిల్లాలుగా విభజించారు అని ఎమ్మెల్యే నాయిని మండిపడ్డారు. మంగళవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ పేరుతో ఆలీబాబా చోర్ ముఠా వస్తుందని ఎద్దేవాచేశారు. బీజేపీ పార్టీకి కొమ్ము కాసే మీరు ఆత్మగౌరవం గురించి మాట్లాడటం సిగ్గుచేటు అని నాయిని అన్నారు. పోరాటాలు, ఉద్యమాల పేరుతో పబ్బంగడపడం మీకు వెన్నతో పెట్టిన విద్య అని.. అబద్ధాన్ని నిజం చేయటంలో కేటిఆర్, హరీష్ దిట్ట అని తెలిపారు. మీరు కోవర్టు రాజకీయాలు చేసి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని.. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉంటారని డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పదేళ్లలో కాంగ్రెస్ నాయకులని ఇష్టరాజ్యంగా కేసులు పెట్టింది మీరు కాదా? మీ భాగోతాల్ని తప్పకుండా ప్రజల్లో ఉండేలా చూస్తామని హెచ్చరించారు. రాష్ట్ర స్థాయి నాయకత్వం లేకపోయినా వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించారన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ నాయకులైన మీరు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ప్రజలను మోసం చేయడానికి సభ పేరుతో దొంగల బ్యాచ్ వస్తుంది ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు వరంగల్ వచ్చిన ప్రతిసారి మమ్మల్ని మాటలతో మోసం చేశారని.. ప్రజలకు ఇచ్చిన మాటలకు కట్టుబడి ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మాది అని అన్నారు. దళిత బంధు పేరుతో, ట్రాక్టర్ ల పేరుతో, ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసింది మీరు కాదా అని బీఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్యే నాయిని ప్రశ్నించారు. జీతం తీసుకుని ఫార్మ్ హౌజ్ లో ఉంటే ఎలా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తే కేసీఆర్ వరంగల్ వస్తున్నాడన్నారు. దీన్దాయల్ నగర్, పెద్దమ్మగడ్డ, సమ్మయ్య నగరాల్లో ఒకసారి అభివృద్ధి చూడండి అని అన్నారు. రాజకీయం మీకు వ్యాపారం లాంటిది.. రాజకీయం మాకు ప్రజా సేవలాంటిది.. అని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. ప్రమాదకరమైన పార్టీ బీఆర్ఎస్ అధికారంకోసం ఎంతమందినైనా మోసం చేస్తారని చేసేది తప్పులు-చెప్పేది గొప్పలు అని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలుస్తారని అనడం మానేసి ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల రిజల్ట్ పై సమీక్ష చేసుకోండని ఎమ్మెల్యే నాయిని సలహా ఇచ్చారు. పదేళ్ల మీ పాలన అభివృద్ధి,15 నెలల మా పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని మాజీ మంత్రి హరీష్ రావు కు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సవాల్ విసిరారు.

## పూడికతీత మట్టి తరలింపు వేగంగా జరగాలి

**కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద**


హనుమకొండ, వాయిస్ టుడే: భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియ వేగవంతంగా జరగాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు లో పూడికతీత పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీలించారు. భద్రకాళి చెరువు నుండి పూడికతీత మట్టి తరలింపు రూట్ మ్యాప్, వాహనాల రాకపోకలకు సంబంధించి వేస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనులు, మట్టి తరలించేందుకు ఇచ్చే వాహనాల కూపన్లను పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఎంత తరలించారనే వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులో నుండి కట్టవరకు చేపట్టిన ఫార్మేషన్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపును అధికారులు వేగవంతం చేయాలన్నారు. పూడికతీత మట్టిని బుధవారం నుండి ప్రారంభించాలన్నారు. పూడికతీత మట్టి పనులు జరుగుతున్న ప్రాంతంలో విద్యుత్తులైట్లను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పూడికతీత మట్టి పనులు సజావుగా సాగేటట్టు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సాగునీటిపారుదల శాఖ ఈఈ శంకర్, డీఈ హర్షవర్ధన్ , కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 12 మార్చి 2025

# సైబర్ సెక్యూరిటీ అంశంపై సింపోజియం సెమినార్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 11 : సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ , కరస్పాండెంట్ కే. సునీల్ కుమార్ పర్యవేక్షణలో సైబర్ సెక్యూరిటీ అనే అంశం పై సింపోజియం జరిగినది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింత శారద ఆధ్వర్యంలో కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్. ఎ. దేవకి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి.రామ్ కుమార్, జనరల్ మేనేజర్, ఐటీ , ఎస్ సి సి ఎల్ గౌరవ అతిడిగా,రిసోర్స్ పర్సన్ గా ఎం. శ్రీనివాస్ రావు, డిప్యూటీ జనరల్ మేనేజర్, ఐటీ, ఎస్ సి సి ఎల్ వారు విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింత శారద మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో, ముఖ్యంగా సైబర్ స్పేస్ రంగంలో వేగవంతమైన మార్పులు అభివృద్ధి, అవకాశాలు జ్ఞానం యొక్క కొత్త శకానికి నాంది పలికాయి అయితే, ఇంటర్నెట్ వేగంగా విస్తరించడం, మొబైల్ సమాచారం వేగంగా వ్యాప్తి చెందడం, సామాజిక మాధ్యమాల వినియోగం పెరగడం కూడా నేరాలు పెరగడానికి కారణమవుతున్నాయి. సైబర్ యుగంలో సమాచార భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని వ్యక్తిగత గోప్యత ని గౌరవించిన నాడే సైబర్ దాడులు తగ్గే




అవకాశం ఉందని వివరించారు.

ఈ సందర్భంగా ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ సైబర్ నేరాలను అరికట్టాలంటే స్ట్రాంగ్ పాస్ వర్డ్స్ నీ కలిగి ఉండటం తో పాటు తెలియని మెయిల్స్ నుంచి వచ్చేటువంటి లింక్స్ ను ఓపెన్ చేయవద్దని అనుమానాస్పదమైనటువంటి మెయిల్స్ వచ్చినప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. మహిళలు బాలికలు, సైబర్ దాడులకు ఎక్కువ ప్రమాదం కలిగి ఉంటారని, ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది మహిళలు ఆన్లైన్లో వేధింపులను అనుబవించారని, ఈ సంఖ్య యువతులలో దాదాపు 50% వరకు పెరుగుతుందని విద్యార్థులైనా మీరు చాలా అప్రమతంగా ఉండాలని తెలియచేశారు.

సందర్భంగా ముఖ్యఅతిథి జి.రామ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాలు ఎన్ని రకాలుగా జరుగుతున్నాయో వివరిస్తూ సైబర్ నేరస్తులు వృద్ధులను మహిళలను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వ పథకాల పేరుతో మోసగిస్తున్నారని వివరిస్తూ పలు రకాలైనటువంటి సైబర్ నేరాల గురించి వివరిస్తూ సైబర్ నేరాల నుంచి తప్పించుకోవాలంటే నగదు లావాదేవీలను బ్యాంకు ద్వారానే నిర్ధారించుకోవాలనికేవైసీ లాంటివి వ్యక్తిగతంగానే అప్డేట్ చేసుకోవాలని అనుమానాస్పద లింక్స్ ను క్లిక్ చేయవద్దని వివరించారు. ఈ కార్యక్రమం లో కంప్యూటర్ సైన్స్ విబాగా అధ్యాపకులు పి.విశాలిని, కే.స్వరూప రాణి, జి.విజయ, సిహెచ్.విమల,డా.షాహీన్ లాయక్ ఇతర విభాగ అద్యపకులు డాక్టర్. జి. శైలజ, వి.రజని, ఎం. శైలజ విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా వందన సమర్పణ జాతీయ గీతాలాపనతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 11 : మున్సిపల్ ఆఫీసు ముందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ విభాగాలు కామారెడ్డి జిల్లాలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష చేపట్టడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిండు శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చే దాకా వరకు ఎలాంటి ఉద్యోగ నియమాకాలను చేపట్టకూడదని గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ త్రీ పరీక్ష ఫలితాలను ప్రకటించాలని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ నిరసన దీక్ష కామారెడ్డి జిల్లా శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు కామారెడ్డిలో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం అధ్యక్షులు సత్తి గారి లక్ష్మి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంతి పద్మారావు మాదిగ మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగయ్య. మాదిగ నాగిరెడ్డి పేట మండలం అధ్యక్షులు తుంట సాయిలు. మాదిగ రామారెడ్డి మండల్ అధ్యక్షులు కొత్త యాదగిరి. మాదిగ గన్నారం అల్లూరి రంగరి సాయిలు. బీఎస్పీ పార్టీ సీనియర్ ఎర్ర శివరాజ్. కన్నాపూర్ లింగం. శ్రీకాంత్. సంగమేశ్వర్. మరియు దీక్షలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో మల్టి నేషనల్ కంపెనీ (MNC) మెగా జాబ్ మేళా

చేవెళ్ల..మార్చి 11(వాయిస్ టుడే)చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో మల్టి నేషనల్ కంపెనీ (MNC) మెగా జాబ్ మేళా (మహిళల)కార్యక్రమాన్ని చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు సమాయాన్ని వృథా చేయకుండా వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. అనంతరం ఈ జాబ్ మేళాలో ఎంపికైన మహిళలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, కంపెనీ సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.



## హెచ్ఎండిఏ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్

చేవెళ్ల..మార్చి11(వాయిస్ టుడే)హెచ్ఎండిఏ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హెచ్ఎండిఏ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో డైరెక్టర్ నీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్ మాట్లాడుతూ కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈ ఎస్ ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఔటర్ రింగ్ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కార్మికుడు రాములు కుటుంబాన్ని ఆదుకోవాలని, ప్రభుత్వం నుంచి వచ్చే ఎక్స్ గ్రేషియా వెంటనే ఇవ్వాలని, కార్మికులందరికీ యూనిఫామ్స్ మరియు ప్రతినెల 5వ తారీఖు లోపు జీతభత్యాలు అకౌంట్ ద్వారా చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డైరెక్టర్ ని కోరారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో లిసిఐటియు సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, హెచ్ఎండిఏ సిఐటియు నాయకులు కుమార్, సహదేవ్, కృష్ణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలి

**జిల్లాలోని కోర్టు డ్యూటీ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 11: మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని కోర్టు డ్యూటీ అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పలు పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేసులు పెండింగ్ ఉండడానికి గల కారణాలను తెలుసుకున్నారు.ఎప్పటికప్పుడు కేసుల పురోగతి వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తూ కేసులలోని ప్రతి విషయాన్ని ఆన్లైన్లో నిక్షిప్తం చేయాలని సమావేశంలో పాల్గొన్న కోర్టు డ్యూటీ అధికారులకు తెలియజేసారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణా చర్యలు ఖచ్చితంగా తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్ బి డబ్ల్యు(నాన్ బెయిలబుల్ వారెంట్స్) జారీ విషయంలో అలసత్వం వహించచకుండా వ్యవహరించాలని సూచించారు.నేరస్థులకు శిక్ష పడే విధంగా కృషి చేసి కన్విక్షన్ రేటును పెంచాలని కోరారు.ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల సలహాలు సూచనలతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సైలు హారిక,హసీనా ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## కూసుమంచి వారాంతపు సంత సమస్యలను పరిష్కరించాలి

**బీసీ సంఘం పాలేరు ఇంచార్జీ పోశం నాగార్జున్**

**సమస్యలను గుర్తించాం, త్వరలో పరిష్కరిస్తాం: తసీల్దార్ కరుణ శ్రీ**

పాలేరు, మార్చి 11 (వాయిస్ టుడే): ప్రతీ సోమవారం నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించే వారాంతపు సంత సమస్యలకు నిలయంగా మారిందని తెలంగాణ బీసీ సంఘం పాలేరు డివిజన్ ఇంచార్జీ పోశం నాగార్జున్ ఆరోపించారు. మండల కేంద్రానికి వివిధ పనుల నిమ్మిత్తం మండలంలోని గ్రామాల ప్రజలు వందలాది మంది ప్రతీ రోజు వస్తూ,పోతూ ఉంటారని సోమవారం మరీ ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తారని అన్నారు. సోమవారం సంత నిర్వహణతో శివాలయం రోడ్డులో విపరీతమైన రద్దీ ఏర్పడి నడిచి వెళ్లే ప్రజలు, వాహనదారులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు.గ్రామ పంచాయితీకి సంత ద్వారా లక్షల రూ. ఆదాయం వస్తున్నా, సంత కాంట్రాక్టర్లు లక్షలాది రూ.లాభాలు అర్జిస్తున్నా సంత కోసం వినియోగదారులకు సరైన స్థలం, మౌళిక వసతులు కల్పించుటలో పూర్తిగా విఫలం చెందారని మండిపడ్డారు..మండల స్థాయి అధికారులు అనేక శాఖలలో ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నా ట్రాఫిక్ సమస్యను పోలీసు శాఖ పరిధిలోనిదని భావించి తమకు ఏమి సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు..ఈ రద్దీ మూలంగా అంబులెన్సు సైతం వెళ్లే మార్గం లేక అత్యవసరమైన క్షతగాత్రులు సైతం అనేక విధాలుగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా మండల అధికారులు శివాలయం వెళ్లే మార్గంలో సంతను నిలుపుదల చేసి ప్రత్యామ్నాయ మార్గం అలోచించి, వేరే ప్రదేశంలో ప్రజలకు అందుగుబాటులో ఉండే విధంగా సంత స్థలాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ సమస్యపై మంగళవారం స్థానిక రెవిన్యూ కార్యాలంలో తాశీల్దార్ కరుణ శ్రీని కలిసి ప్రతినిధి బృందంతో ఒక వినతిపత్రాని అందజేశారు.వెంటనే స్పందించి ఈ సందర్బంగా తాశీల్దార్ మాట్లాడుతూ... రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి త్వరలోనే సంత సమస్యను పరిష్కరించేందుకుతగిన కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శీలం రవి, మండల నాయకులు రెడ్డబోయిన పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## నిఖిల్ భరత్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థికి డాక్టరేట్ పట్టా



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి. మార్చ్11: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో నర్సరీ నుండి టెన్త్ వరకు విద్యను అభ్యసించిన ఎస్ రచన శ్రీ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి న్యూట్రిషన్ పరిశోధన లో యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ను పొందారు.రైతు కుటుంబాన్ని నుండి వచ్చిన విద్యార్థిగా పాఠశాల దశ నుండి వ్యవసాయం పట్ల ఎక్కువ మక్కువ చూపించేవారు. పాఠశాలలో నిర్వహించిన ప్రతి సెమినర్స్ ఎప్పుడు వ్యవసాయం మీద మాట్లాడేవారు. తక్కువ వ్యవసాయంలో పరిశోధనలు చేసి ఆధునిక వ్యవసాయంలో ఇంకా ఎక్కువ ఉత్పత్తులు పెంచాలని తపనతో ఎమ్మెస్సీ అగ్రికల్చర్ చేసి అదే యూనివర్సిటీ నుండి పీహెచ్డీ చేసి జిల్లాలోనే న్యూట్రిషన్ లో పీహెచ్డీ పొందిన ఏకైక మహిళగా నిలిచారు. ప్రస్తుతం తను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ లో సీనియర్ రిసేర్చ్ సైంటిస్ట్ గా కొనసాగుతున్నారు. విద్యార్థి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ వి బి మహర్షి అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో నూతన పరిశోధనలు చేసి న్యూట్రిషన్ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఆమెను పాఠశాల విద్యార్థి దశ నుండి ప్రోత్సహించిన ప్రధానోపా ధ్యాయురాలు సిహెచ్ అనితకు ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు జగన్‌కు లేదు

**టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి భరత్**



గోకవరం మార్చి 11 వాయిస్ టుడే ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ సు పరిపాలన అందిస్తున్న ఈ యొక్క కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి లేదని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి భరత్ అన్నారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ కు విద్య గురించి మాట్లాడే హక్కు లేదని రాష్ట్రాన్ని, వ్యవస్థని సర్వనాశనం చేసింది మీరు కాదా అని భరత్ అన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఒక రోడ్డు గాని, ఒక ప్రాజెక్టు గానీ ఒక పరిశ్రమ కూడా తీసుకురాలేదని, మీ యొక్క ప్రభుత్వంలో ఎన్ని వేల కోట్లు అప్పు లతో ముంచేసిన నిన్ను బెంగళూరు ప్యాలస్ కే ప్రజలు పరిమితం చేశారని తెలిపారు. అప్పుడప్పుడు నేను ఉన్నానని గుర్తు చేయడానికి మీయొక్క సాక్షి ఛానల్, పేపరు సోషల్ మీడియాని వాడుకుంటున్నావని తెలిపారు. ప్రతిపక్ష హోదా లేని నీవు కూటమి ప్రభుత్వం గురించి ఏం మాట్లాడతావని భ్రమలో మునిగి తేలవద్దని ప్రజలు ఎప్పుడో నిన్ను చేదరించుకున్నారని అధికార గురించి ఆశ పెట్టుకోవద్దు అని భరత్ ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం తక్కువ కాలంలో ఒక ప్రణాళిక బద్ధమైన పాలన అందిస్తుందని నీవు చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ అభివృద్ధి చూపిస్తూ సంక్షేమాలు అమలు చేయడం అంటే అనుభవం ఉన్న చంద్రబాబుకే చెల్లుతుందని భరత్ అన్నారు. ఈ యొక్క సమావేశంలో మచ్చ మోహన్, జక్కల చిన్ని, కొల్లపు చంటి, కిరణ్ కుమార్, తేజ తదితరులు పాల్గొన్నారు.




## మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాలలో మహిళా దినోత్సవం వేడుకలు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్11బీ జగిత్యాల జిల్లా మెటుపల్లి మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం అత్యంత వైభవంగా జరిపించారు. ఈ సమావేశానికి డాక్టర్ మాధవి,విశిష్ట లు మున్సిపల్ కౌన్సిల్ మెటుపల్లి మేనేజర్ నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ... చదువుతూనే సంస్కారం మరియు లోకజ్ఞానం తెలుస్తాయని చదువు లేకుంటే అజ్ఞానులుగా మిగిలిపోతారని అదేవిధంగా ఆరోగ్యం చాలా ముఖ్యమని అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ మేనేజర్ మాధవి మాట్లాడుతూ...స్త్రీ ఎక్కడైతే పూజింపబడుతుందో అక్కడ దేవతలు పూజింపబడతారని మహిళా దినోత్సవం ఒకరోజు కాదని ప్రతిరోజు జరుపుకోవాలని,ప్రతి స్త్రీలో తల్లి చెల్లిని చూడాలని అన్నారు.

అంతేకాకుండా స్త్రీ లేని చోటు లేదని స్త్రీ తలుచుకుంటే దేనినైనా సాధించగలరని కొని ఆడారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ కే తిరుపతి మాట్లాడుతూ...స్త్రీని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్త్రీ కుటుంబంతో పాటు దేశాన్ని కూడా చక్కబెట్టే సామర్థ్యం ఉందని,ప్రతి స్త్రీ ఒక మహాశక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న స్త్రీ ఉద్యోగులను శాలువా మరియు గిఫ్ట్ లతో ప్రిన్సిపల్ సన్మానించారు. ఈ సమావేశంలో కళాశాల కోఆర్డినేటర్ సయ్యద శమిన, స్కూల్ కోఆర్డినేటర్ ఏ హరీష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తా తెలంగాణ యూనివర్సిటీ వీసీ

కామరెడ్డి వాయిస్ టుడే మార్చ్ 11: ఆరోగ్య కేంద్రంకు కృషి చేస్తానని, తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ యాదగిరి రావు అన్నారు. మంగళవారం నాడు ఆయన భిక్కనూరు మండలం బి టి ఎస్ చౌరస్తా లో ఉన్న సౌత్ క్యాంపస్‌ను ఆయన విజిట్ చేశారు. ఈ సందర్భంగా క్యాంపస్ లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అయితే డ్రైనేజీ సమస్య తలెత్తడం వలన దుర్గంధం వ్యాపిస్తుందని చెప్పగా, వారం రోజుల్లో సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. విద్యార్థులకు పెడుతున్న భోజనంతో పాటు, డైనింగ్ హాల్, నిత్యవసరాలు నిల్వ ఉంచే గదిని, దక్షిణ ప్రాంగణం పరిసరాలను ఆయన పరిశీలించారు. చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడం తో పాటు, విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట యూనివర్సిటీ ఏఈ వినోద్, క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, హాస్టల్ వార్డెన్లు డాక్టర్ యాలాద్రి, డాక్టర్ సునీత, డాక్టర్ మోహన్ బాబు, నాగరాజు, నారాయణ గుప్తా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లాలో యువ నాయకత్వం భవితత్వం ఏమిటి?
# యువకులు ప్రజా ప్రతినిధులు కాగలరా?

(వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో)

**స్థానిక సంస్థల ఎన్నికలలో యువ నాయకుల భవితవ్యంపై వాయిస్ టుడే ప్రత్యేక కథనం...**

**రాబోయే స్థానిక ఎన్నికలలో ములుగు జిల్లాలోని వివిధ మండలా లలో యువనేతల రాత మారేనా?**

**పార్టీ లో అరకొర పదవులతోనే సరిపెడతారా.?**

**స్థానిక ఎన్నికల్లో టికెట్ ఇచ్చి యువ ప్రజా ప్రతినిధులను చేస్తారా?**

**యువత తో వెట్టి చాకిరి చేయించుకొని పదవుల్లో మాత్రం వారికి వెనక్కి నెట్టేస్తున్నారా?**

**తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలల్లో కీలకంగా ఉన్న యువ నాయకులకి పదవుల విషయం లో మాత్రం నిరాశే మిగులుతుందా?**

**అసంతృప్తితోనే యువ నాయకత్వం ముందుకు సాగుతుందా?**

**అనే ప్రశ్నకు ములుగు జిల్లాలో యువ నాయకుల నుండి మెజారిటీ యువ నాయకుల నుండి అవుననే సమాధానం వినిపిస్తుంది.**

రాజకీయ పార్టీల కోసం
జెండాలు కట్టేది యువత
జేజేలు కొట్టేది యువత
చొక్కాలు చింపుకునేది యువత
రక్తాలు చిందించేది యువత
పార్టీ కోసం అహర్నిశలు శ్రమించేది యువత చివరకు
కేసుల పాలైయ్యేది కూడా యువతే
జైలుకు వేళ్ళేది యువత
త్యాగాలు చేసేది యువత


కానీ పదవులు మాత్రం పైరవీ దారులకు పైసలు ఉన్న వాళ్లకే వరిస్తున్నాయి అనేది యువత వాదన. టికెట్లు వారిని వెతుక్కుంటూ వారి గేటు ముందు బారులు తీరుతున్నాయి అనే నానుడి వినబడుతోంది. జిల్లా మొత్తం పలుకుబడి ఉండి, పార్టీ కార్యక్రమాలలో సేవా కార్యక్రమాల్లో సైతం అందరికి బాగా తెలిసిన యువ నాయకులు పార్టీ లో ఉన్నా కూడా పక్క గ్రామ ప్రజలకి కూడా తెలియని బడా బాబులకే ఎన్నికల్లో" బి"ఫార్మ్ లు ఇస్తున్నాయి పార్టీలు.

అనాదిగా ఆ పార్టీ ,ఈ పార్టీ అని తేడా లేకుండా అన్ని



ప్రధాన పార్టీల్లో ఇదే తంతు నడుస్తోంది. పార్టీ కోసం పని చేసిన యువకులకు తగిన ప్రాధాన్యత పదవులు ఇవ్వడం లో పార్టీ లు వెనుకపడే ఉన్నాయ నే వాదనలు ములుగు జిల్లాలో వినిపిస్తున్నాయి. పార్టీలో ఉండే సాధారణ పదవులు ఇచ్చి వాటితోనే సంతృప్తి పడండి. రాజకీయ పదవులు మాత్రం ఎన్నికల్లో ఆర్థికంగా ఓటర్లను సంతృప్తిపరిచే వారికే పార్టీ టికెట్లు ఇస్తాం అన్న విధంగా పలు పార్టీలు వ్యవహారిస్తున్నాయి అనేది అనేది బహిరంగ వాస్తవమే! ములుగు జిల్లాలో ఎంతో మంది యువ నాయకులు ఉన్నారు. అన్ని మండలాల్లో అన్ని పార్టీలల్లో కూడా యువ నాయకులు అధిక సంఖ్యలో ఉన్నారు. వివిధ మండలాల్లో ఉన్న యువ నాయకులకు జిల్లా మొత్తం గా మంచి గుర్తింపు ఉన్న వారి పనితీరు, చురుకుతనం రాజకీయ విశ్లేషణ, అవగాహన, స్థానిక సమస్యలపై ,ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై పరిణితి , మెరుగ్గా కన పరిచిన కూడా ఇంత వరకు జిల్లాలోని ఏ మండలం లో ఏ ఎన్నికల్లో కూడా యువతకి అవకాశాలు రాకపోవడం అనేది చాలా బాధాకరం అని యువతరం వాపోతోంది.

ఈ సారి జరగబోయే స్థానిక ( సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి) ఎన్నికల్లో అయిన పార్టీ లు యువకుల్ని గుర్తిస్తుందో లేదో వేచి చూడాలి. ప్రధాన పార్టీల బలం ,బలగంగా అనుక్షణం పనిచేసే యువ నాయకుల రాత ఈ




స్థానిక ఎలక్షన్లలో ఆయన మారేనా

తమ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఆ పార్టీలకు వెన్ను దన్నుగా సైనికుల పనిచేస్తూ రాజకీయ పార్టీలకే తమ యవ్వనాన్ని దారా దత్తం చేస్తున్న యువతరానికి ఈసారి ప్రధాన పార్టీలు సర్పంచ్, ఎంపిటిసి ,జడ్పిటిసి లాంటి పోటీలలో వారి శ్రమకు తగ్గట్టుగా పార్టీకి చేసిన సేవకు గుర్తుగా టికెట్లు ఇస్తుందా లేదా అనేది

ఇప్పుడు ప్రధాన పార్టీ లలో పని చేస్తే ప్రతి యువకుడి ఆలోచన. ప్రతి ప్రధాన పార్టీలు యువతే మా పార్టీకి బలం, యువతే మా పార్టీని ఈ స్థాయి వరకు తీసుకొచ్చింది, ఈరోజు మా పార్టీ మనుగడలో ఉండడానికి యువతే అని, గొప్పలు చెప్పే పార్టీ పెద్దలు ఈసారి యువతరానికి ఈ స్థానిక ఎలక్షన్లలో యువ నాయకుల కు అవకాశం ఇస్తారా, లేదా అనేది చూడాలి ఆశావాహులుగా యువతరం తమ పార్టీలవైపు ఎదురుచూస్తూ ఉంది . యువత తాము నమ్ముకున్న పార్టీలను తమ భుజాలపై మోస్తూ తమ యవ్వనాన్ని మొత్తం పార్టీకి అంకితం చేసిన యువకులకు ప్రధాన పార్టీలు స్థానిక ఎలక్షన్లో టికెట్లు ఇచ్చి వారి శ్రమకు గౌరవాన్ని గుర్తింపుని ఇస్తుందా లేదా అనేది ఓ ప్రశ్నార్థకమే? ముందు ముందు ప్రధాన పార్టీల నుండి ఎటువంటి సందేశాలు వస్తాయో చూడాలి.



## బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో 'ఛావా' సినిమా ప్రదర్శన

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-11వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని మంగళవారం బిజెపి పెద్ద పల్లి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నుండి శ్రీరామ మల్టీప్లెక్స్ థియేటర్ వరకు పాదయాత్రతో డిజె సౌండ్స్, కాషాయ జెండాలతో భారీ జనసంఖ్యలో ర్యాలీగా వెళ్లి ఛత్రపతి శంభాజీ మహారాజ్ చిత్రపటానికి నివాళులర్పించి, అనంతరం శ్రీరామ మల్టీప్లెక్స్ థియేటర్ లో తెలుగు 'ఛావా' సినిమా మధ్యాహ్నం ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ శంభాజీ మహారాజ్ జీవిత చరిత్రను తెలుసుకుని ప్రతి ఒక్కరు హిందు ధర్మాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో దుగ్యాల ప్రదీప్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోట్టే ముక్కుల సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మీసా అర్జున్ రావు, బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు, మిట్టపల్లి ప్రవీణ్, కందూనూరి కుమార్, బి జే వై ఎమ్ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కొల్లూరి సంతోష్, ఏగోళపుసదయ్య గౌడ్, గజ బింకర్ పవన్, సౌదరి మహేందర్ యాదవ్, భూసారపు సంపత్, బిజెపి నాయకులు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## వారం రోజుల్లో ఇళ్ళు మంజూరు
### పదిహేను రోజుల్లో రైతు భరోసా
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

పాలేరు, మార్చి 11 (వాయిస్ టుడే ): పేదవారి ప్రభుత్వం కావాలని తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకొచ్చారని వారం రోజుల్లో పేదలకు ఇళ్ళు మంజూరు చేసి, పనులు ప్రారంభిస్తామని, అదే విధంగా ప్రతీ రైతుకు పక్షం రోజుల్లో రైతు భరోసా డబ్బులు బ్యాంకులో జమ చేస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంగళవారం నేలకొండపల్లి మండలంలో అనాసాగరంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం,సదాశివపురంలో సీసీ రోడ్ల శంకుస్థాపన,నాచేపల్లిలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం,చెరువు మాదారంలో పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం,చెన్నారంలో పిఏసీఎస్ గోడౌన్ ప్రారంభోత్సవం, ఇంకా పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేయలేని పనులను ఈ ప్రభుత్వం ఎన్నో చేసిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికే కొన్ని అమలు చేయగా ఇంకా మిగిలిన వాటిని త్వరలోనే అమలు చేస్తామని చెప్పారు. ధనిక రాష్ట్రంలో కేసీఆర్ ఏలుబడిలో 7 లక్షల కోట్లు అప్పులు చెడిందని, అప్పులకే ప్రతీ నెల 6500 కోట్లు రూ. వడ్డీ కింద చెల్లిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెదురూమ్ ఇళ్ల ఆశ చూపి ఓట్లు వేయించుకొన్నారని అన్నారు. అవి ఇప్పుడు మొండి గోడలుగానే మిగిలాయని చెప్పారు. వాటిని ఇప్పుడు మన ఇందిరమ్మ ప్రభుత్వంలో పూర్తి చేస్తున్నామని తెలిపారు. అర్హులకు రేషన్ కార్డులు పూర్తి చేస్తామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 200 కోట్ల వ్యయంతో ప్రతీ నియోజకవర్గంలో ఒక ఇంటర్నేషనల్ పాఠశాలను నిర్మించే ప్రణాళికను సిద్ధం చేసినట్లు వివరించారు. మాది చేతల ప్రభుత్వం అని కేసీఆర్ ది కోతల ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. ప్రతీ హామీని చిత్తశుద్ధితో అమలు చేయనున్నట్లు వివరించారు.అదే విధంగా కూసుమంచి మండలం గురువాయిగూడెంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లెంపల్లి సుధాకర్ రెడ్డి కుమార్తె వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులు నిఖితరెడ్డి, రాకేష్ రెడ్డి దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధిదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలలో భాగంగా పుష్పయాగం అష్టోత్తర శతఘటభిషేకం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట ఈరోజు తేది:11-03-2025 మంగళవారం ఉదయం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధన అనంతరం ఉదయం 10 గంటలకు శ్రీ స్వామివారి అష్టోత్తర శతఘట్ట అభిషేకం ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధానార్చకులు వేద పండితులు అర్చక బృందం పారాయములు అత్యంత వైభవంగా నిర్వహి చారు ఈ వేడుకల్లో గౌరవ శ్రీ ఎం హనుమంతరావు గారు జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలయ అనువంశిక ధర్మకర్త శ్రీ బి నరసింహమూర్తిగారు కార్యనిర్వాహన అధికారి సి ఏ భాస్కర రావు గారు సహాయ నిర్వాహణాధికారులు పర్యవేకులు ఉద్యోగ సిబ్బంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు



## బిఆర్ఎస్ నాయకులకు అవగాహన లేదు
**యూత్ కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్**



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : బిఆర్ఎస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఏదైనా మాట్లాడే ముందు వెనకా ముందు ఆలోచించి మాట్లాడాలని యువజన కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ అన్నారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో దేవస్థానం ఈవో నిబంధనలు విస్మరించారని విమర్శించడం సరైన కాదని అన్నారు ప్రభుత్వం నిబంధనలు మేరకే ప్రజాప్రతినిధులకు విఐపి లకు తగిన విధంగా ఆహ్వానాలు పలికారని అన్నారు. గతంలో భద్రాచలం కు కేసీఆర్ మనవడు హిమాన్షు ఏ ప్రజాప్రతినిధి హోదాలో వెళ్ళారో బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కంటే ఈసారి యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించిందని అన్నారు ప్రభుత్వ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా కృషి చేశారని అన్నారు ఇది చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి తన అనుచరులతో కొండపైకి వెళ్లి ఈవో వద్ద హల్చల్ చేసే ప్రయత్నం చేశారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు. స్వామివారికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు తలంబ్రాలను తీసుకువచ్చారని అన్నారు. వెంట ఉన్న ఇతర భక్తులు అందరికీ కూడా దేవస్థానం అధికారులు తగిన విధంగా అనుమతిని ఇచ్చారని అన్నారు. ఇందులో ఎలాంటి లోపాలు లేకున్నా ఉద్దేశపూర్వకంగా బిఆర్ఎస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు ఇకముందు ఇలాంటి లేనిపోని విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు కావాలని ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు విమర్శలు చేస్తే బిఆర్ఎస్ నాయకులకు తగిన విధంగా బుద్ధి చెబుతామని మంగ కిరణ్ కుమార్ హెచ్చరించారు.



## హుస్నాబాద్‌లో ఏసిపి కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్
**అనంతరం ఎసిపి కార్యాలయ నూతన భవనాన్ని పరిశీలించారు**
**హుస్నాబాద్ ఎసిపి సతీష్ చైర్ లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు**

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 12 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఈరోజు నూతనంగా నిర్వహించడం ఏసిపి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఐజి రమేష్ రెడ్డి ఐపీఎస్, సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి, సీపీ అనురాధ, ఇతర ముఖ్య అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ఎసిపి కార్యాలయాన్ని పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ ఎండి రమేష్ రెడ్డి ఐపీఎస్,సీపీ ,ఇతర అధికారులతో గారితో కలిసి ప్రారంభించుకోవడం జరిగింది. గతంలోనే ఎసిపి కార్యాలయం ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పటికీ నిర్మాణానికి ఆలస్యం జరిగింది పెండింగ్ పనులు పూర్తి చేసుకోవడం జరిగింది. ప్రజలు వస్తే అందరికీ న్యాయం జరిగేలా కార్యాలయం ఉండాలి. పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు. హుస్నాబాద్ ప్రాంతంలోశాంతి భద్రతల విషయంలో సమస్య ఏర్పడినప్పుడు అండగా ఉంటామని భరోసా కల్పించాలి.. ముఖ్యమంత్రి ఆలోచన లో ఫ్రెండ్లీ పోలీస్ అంటే నేరస్తుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి.. బాధితులు వస్తె దగ్గరకు చేర్చుకొని న్యాయం చేయాలి. నేరం చేయాలంటే నేరస్తుడు భయపడేలా హుస్నాబాద్ పోలీసులు పని చేయాలి.. ప్రజలు ఏ సమస్య వచ్చిన పోలీస్ స్టేషన్ కి వచ్చి వారి సమస్యలు చెప్పుకోవాలి.



## జాతీయస్థాయి కరాటే, కుంగ్ ఫులో సత్తా చాటిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-11వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు పెద్దపెల్లి జిల్లాలో సోమవారం జరిగిన జాతీయస్థాయి కరాటే, కుంగ్ ఫు టోర్నమెంట్ లో కట విభాగంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సహస్ర,వెండి పధకం హేమలత, సుకృతి, లు విద్యార్థినిలు పథకాలు సాధించారు. వీరిని ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాస్, మంకీ ఫిస్ట్ కుంపు అకాడమీ మాస్టర్ జి సతీష్, గ్రాండ్ మాస్టర్ మదన్ కుమార్, ఉపాధ్యాయులు రామకృష్ణ, మహేశ్వర్, సతీష్ తిరుపతిరావు, సారయ్య ఉమారాణి స్వర్ణలత, లక్ష్మణ్, విద్యార్థులను అభినందించారు.

## త్వరలో అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లు
**ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు: ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మార్చి-11వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మంగళవారం మండల పట్టణానికి చెందిన ముప్ప ఎనిమిది మంది లబ్ధిదారులకు ముప్పై ఎనిమిది లక్షల నాలుగు వేల నాలుగు వందల ఎనిమిది రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన అనంతరం సుల్తానాబాద్ పట్టణంలోని ఆరు ఏడవ వార్డుల్లో నలభై రెండు లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీ ప్రకారం దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే పది సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. త్వరలోనే అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే చరిత్ర సృష్టించింది అని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
బుధవారం, 12 మార్చి 2025



# చిరంజీవి అలా పిలిచేసరికి ఆశ్చర్యపోయా: నాని

హీరోగానే కాకుండా నిర్మాతగానూ తన వైవిధ్యాన్ని చాటుకుంటున్నారు నాని. ఆయన నిర్మాతగా వ్యవహరించిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. మార్చి 14న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇటీవల చిరంజీవితో జరిగిన ఓ సరదా సంభాషణను పంచుకున్నారు. "నాగచైతన్య పెళ్లిలో నేను కారు దిగి మండపంలోకి వెళ్తుంటే చిరంజీవి ఎదురువచ్చారు. ప్రొడ్యూసర్ గారు బాగున్నారా అని పలకరించారు. నన్ను కాదనుకొని వెనక అశ్వినీదత్ లాంటి గొప్పవాళ్లు ఎవరైనా వస్తున్నారేమోనని చూశాను. ఎవరూ లేరు. 'మిమ్మల్నే ప్రొడ్యూసర్ గారు' అని చిరంజీవి నాకు హగ్ ఇచ్చారు. ఆయన నన్ను అలా పిలవడంతో ఆశ్చర్యపోయాను" అని చెప్పారు.



# రంభ రీ ఎంట్రీ.. క్లారిటీ ఇచ్చిన నిర్మాత

1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ . ఈ నటి మరోసారి వెండి తెరపై సందడి చేయనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా తమిళ నిర్మాత ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ వార్తలపై స్పందించారు. ఆమె రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.

ఇటీవల జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను ఈ నటి రీ ఎంట్రీ గురించి మాట్లాడారు. "రంభ ఆర్థికంగా సెటిల్ అయ్యారు. తన భర్త కూడా పెద్ద వ్యాపారవేత్త. ఆయన ఇటీవల నన్ను కలిసినప్పుడు రంభకు మంచి సినిమాలో అవకాశం ఇవ్వమని కోరారు. అలాంటి ప్రాజెక్ట్ ఏమైనా ఉంటే కచ్చితంగా ఆమెను సంప్రదిస్తానని అతడికి హామీ ఇచ్చాను" అని చెప్పారు. దీంతో త్వరలోనే ఈ నటి రీ ఎంట్రీ ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

రాజేంద్ర ప్రసాద్ హీరోగా నటించిన 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపుతెచ్చుకున్నారు రంభ. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు సొంతం చేసుకున్నారు. అంతేకాదు.. దేశముదురు, యమదొంగ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో అదరగొట్టారు. ఈ పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. 2010లో కెనడాలో స్థిరపడిన ఇంద్రకుమార్‌ను వివాహం చేసుకున్నారు. దీంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. నటనకు దూరంగా ఉంటున్నప్పటికీ పలు టీవీ డ్యాన్స్ షోలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. చివరిసారి 2008లో వెండితెరపై కనిపించారు రంభ.





# ఒడిశాకు ప్రియాంక చోప్రా..


ప్రస్తుతం ఎక్కడ చూసినా SSMB29 ముచ్చట్లే వినిపిస్తున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో స్టార్ హీరో మహేశ్ బాబు నటిస్తున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా కీలకపాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నటి పంచుకుంటున్న తన అప్‌డేట్స్ క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. దీంతో SSMB29 హ్యాష్‌ట్యాగ్ మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. తాజాగా ప్రియాంక తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోలు, వీడియో పంచుకున్నారు. ఆ వీడియో చూస్తే, ఆమె ఒడిశా వెళ్లినట్లు తెలుస్తోంది. దానితో పాటు విమానం నుంచి చూస్తున్న ఓ స్టైలిష్ ఫొటోను కూడా ప్రియాంక షేర్ చేశారు. SSMB29 షూటింగ్ కోసమే ఆమె అక్కడకు వెళ్లినట్లు సమాచారం. మార్చి 10న విమానాశ్రయంలోని సిబ్బందితో ప్రియాంక దిగిన ఫొటో కూడా నెట్టింట వైరలైన విషయం తెలిసిందే.

# నా పుట్టినరోజు కానుక 'రాబిన్‌హుడ్': నితిన్



ఆరోగ్యకరమైన హాస్యంతో అందరికీ కడుపుబ్బా నవ్వించే చిత్రమే 'రాబిన్‌హుడ్' అన్నారు నితిన్. ఆయన కథానాయకుడిగా... మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కిన చిత్రమిది. శ్రీలీల కథానాయిక. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. రాజేంద్రప్రసాద్ ముఖ్యభూమిక పోషించారు. ఈ చిత్రం ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా చిత్రబృందం మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించింది. కథానాయకుడు నితిన్ మాట్లాడుతూ "నన్ను, శ్రీలీలనీ హిట్ జోడీగా నిలబెట్టే చిత్రమిది. నేను, దర్శకుడు వెంకీ కలిసి ఈమధ్యే సినిమాని చూసుకున్నాం. నా కెరీర్‌లోనూ, తన కెరీర్‌లోనూ అతి పెద్ద సినిమాగా నిలుస్తుందని నమ్మకంగా చెబుతున్నా. ఈ నెల 30న నా పుట్టినరోజు. 28నే ఈ చిత్రం వస్తోంది. ఈసారి నా పుట్టినరోజుకి వెంకీ ఇస్తున్న కానుకే ఈ చిత్రం. తన తొలి చిత్రం 'ఛలో' ఎంత వినోదం పంచిందో, దానికి రెట్టింపు వినోదం 'భీష్మ' పంచింది. దానికి రెట్టింపు స్థాయిలో 'రాబిన్‌హుడ్' ఉంటుంది" అన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ "విడుదలైన మూడు పాటలు, టీజర్ చాలా ఆదరణ పొందాయి. ఈ సినిమాలో హాస్యం, యాక్షన్, పాటలు, విజువల్స్... ఇలా ప్రతి విభాగం చాలా బాగుంటుంది" అన్నారు. వెంకీ కుడుముల మాట్లాడుతూ "నాలోనే విమర్శకుడు ఉన్నాడు. అందుకే ఏ విషయంలోనూ రాజీపడకుండా సినిమా తీస్తుంటా. ఈ సినిమాకి చాలా సమయం దొరికింది. అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుని చేశా. ఇప్పటివరకూ నేను తీసిన అత్యుత్తమమైన సినిమా ఇదే. నిర్మాతలు లేకపోతే ఈ సినిమా ఇంత బాగా వచ్చేది కాదు. చిన్న పాత్ర అయినా చేయడానికి ఒప్పుకున్న క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కి కృతజ్ఞతలు" అన్నారు. శ్రీలీల మాట్లాడుతూ "మా నుంచి ఎలాంటి పాత్రలు, సంభాషణల్ని ఊహిస్తారో అవన్నీ ఉంటాయి ఈ సినిమాలో. అందరం నిజాయతీగా పనిచేశాం" అన్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "ఈమధ్య థియేటర్లలో కుటుంబంతో కలిసి హాయిగా చూసే సినిమాలు రావడం లేదనే ఫిర్యాదుని దాటి 'రాబిన్‌హుడ్' వినోదం పంచుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర చిత్రబృందం పాల్గొంది.

# రంగస్థల యోధులకు అంకితం



ముగ్గురి జీవితాల్ని ఓ క్రికెట్ మ్యాచ్ ఎలాంటి మలుపులు తిప్పిందనే కథాంశం ఆధారంగా రూపొందిన చిత్రం 'టెస్ట్'. అగ్ర కథానాయిక నయనతార, ఆర్.మాధవన్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ స్పోర్ట్స్ డ్రామాను ఎస్ శశికాంత్ తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమాలోని 'అరేనా..' అంటూ సాగే పాటను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. మన రంగస్థలంలోని పోరాట యోధులకు ఈ చిత్రాన్ని అంకితం చేస్తున్నట్లు తెలుపుతూ మొదలైందీ గీతం. మన దేశాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టడానికి కష్టపడిన ఎంతో మంది క్రికెటర్లను ఉద్దేశించి సాగుతున్న ఈ పాట సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. వైనాట్ స్టూడియోస్ నిర్మించిన ఈ సినిమా వచ్చే నెల 4న ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.

# గోదావరిఖని నేపథ్యంలో ప్రేమకథ



'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల నిర్మాతగా మారుతున్నారు. సమ్మక్క సారక్క క్రియేషన్స్ పేరుతో నూతన నిర్మాణ సంస్థను ఆరంభించారు. తొలి ప్రయత్నంగా చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్‌తో కలిసి 'ఏఐ అమీనా జరియా రుక్సానా-గులాబీ' పేరుతో ఓ ప్రేమకథను తెరకెక్కించబోతున్నారు. దీనికి ఆయనే కథనందిస్తున్నారు. చేతన్ బండి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. సోమవారం అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. '2009లో గోదావరిఖని నేపథ్యంలో యథార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నాం. ఒక అబ్బాయిని గాఢంగా ప్రేమించే అమ్మాయి తాలూకు లోతైన భావోద్వేగాలను ఆవిష్కరిస్తుంది. త్వరలో రెగ్యులర్ షూటింగ్‌ను మొదలుపెడతాం' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కథ : శ్రీకాంత్ ఓదెల, నిర్మాతలు: శ్రీకాంత్ ఓదెల, అనురాగ్ రెడ్డి, శరత్‌చంద్ర, రచన-దర్శకత్వం: చేతన్ బండి.

# సాయికుమార్‌కు కుమురం భీం జాతీయ పురస్కారం



నటుడిగా స్వర్ణోత్సవం చేసుకుంటున్న సాయికుమార్ అరుదైన గౌరవం అందుకోనున్నారు. 2024 సంవత్సరానికి గానూ ఆయన్ని ప్రతిష్ఠాత్మక కుమురం భీం జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు దాని సెలక్షన్ కమిటీ ఛైర్మన్ సి.పార్థసారధి ప్రకటించారు. భారత కల్చరల్ అకాడమి, ఓం సాయి తేజ ఆర్ట్స్, ఆదివాసి సాంస్కృతిక పరిషత్ సంయుక్త నిర్వహణలో గత 12ఏళ్లుగా ఈ పురస్కారాలు అందిస్తున్నారు. ఇప్పటికే రాజేంద్ర ప్రసాద్, సుద్దాల అశోక్ తేజ, అల్లాణి శ్రీధర్, గూడ అంజయ్య లాంటి దిగ్గజాల్ని ఈ పురస్కారంతో సన్మానించామని.. దీనిలో భాగంగా అవార్డుతో పాటు జ్ఞాపిక, రూ.51,000 నగదును అందిస్తామని కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ నెల 23న కుమురం భీం జిల్లాలోని ఆసిఫాబాద్‌లో అవార్డు ప్రదానోత్సవం జరగనుంది.

# గ్రూప్-2 టాపర్ హరవర్ధన్‌రెడ్డి

**600 మార్కులకు 447.088 మార్కులు..**

**అభ్యర్థుల జనరల్ ర్యాంకులు వెల్లడించిన టీజీపీఎస్సీ**

**కమిషన్ వెబ్‌సైట్‌లో అభ్యర్థుల ఓఎంఆర్ స్కాన్డ్ కాపీలు**

**టాప్ 31 ర్యాంకుల్లో అందరూ పురుష అభ్యర్థులే**

**హైదరాబాద్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) విడుదల చేసిన గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో నారు వెంకట హరవర్ధన్‌రెడ్డి నంబర్ వన్ ర్యాంకు సాధించాడు. మొత్తం 600 మార్కులకుగాను అతడు 447.008 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను టీజీపీఎస్సీ మంగళవారం విడుదల చేసింది. జీఆర్‌ఎల్‌ను కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. మంగళవారం మధ్యాహ్నం టీజీపీఎస్సీ కార్యాలయంలో చైర్మన్ బుర్రా వెంకటేశం అధ్యక్షతన కమిషన్ సమావేశం జరిగింది. సభ్యులు అమీర్‌ఉల్లా ఖాన్, ప్రొఫెసర్ యాదయ్య, యం.రామ్మోహనరావు, పాల్వాయి రజిని సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రూప్-2 జీఆర్‌ఎల్, ఫైనల్ కీ విడుదలకు నిర్ణయం తీసుకున్నారు. అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ స్కాన్డ్ కాపీలను కూడా వ్యక్తిగత లాగిన్‌లో అందుబాటులో ఉంచారు. కాగా, టాప్ 31 ర్యాంకుల్లో మహిళలు ఎవరూ లేకపోవటం గమనార్హం.

**13 వేలమంది అనర్హత**

గ్రూప్-2 సర్వీసులకు సంబంధించి 18 కేటగిరీల్లో 783 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ 29 డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ జారీ చేసింది. 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు... దాదాపు నెలరోజుల పాటు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. 5,51,855 మంది అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు మూడుసార్లు వాయిదా పడ్డ ఈ పరీక్షలు ఎట్టకేలకు గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగాయి. 33 జిల్లాల్లోని 1,368 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. 2,49,964 మంది అభ్యర్థులు మాత్రమే మొత్తం నాలుగు పేపర్లు రాశారు. తాజాగా 2,36,649 మంది అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ లిస్టు, ఫైనల్ కీలను టీజీపీఎస్సీ విడుదల చేసింది. వివిధ కారణాలతో 13,315 మంది అభ్యర్థులు అనర్హతకు గురయ్యారు.

# పాక్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు హైజాక్

## పట్టాలు పేల్చి.. ఆపై కాల్పులు

**ఎదురు కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన 30 మంది పాక్ జవాన్లు**

**లాహోర్, మార్చి 11:** పాకిస్థాన్‌లో సుమా రు 500 మంది ప్రయాణికులతో వెళు తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం హైజాక్ అయింది. రైలును తామే హైజాక్ చేసిన ట్టు బలోచిస్తాన్ వేర్పాటు ఉగ్రసంస్థ బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ(బీఎల్‌ఏ) ప్రకటించింది. పలు భద్రతా సంస్థల్లో పని చేస్తున్న 214 మందిని బందీలుగా తీసుకోవడంతోపాటు 30 మంది పాక్ సైనికులను హత మార్చినట్టు వెల్లడించింది. భద్రతా బలగాలు వెనక్కి తగ్గపోతే బందీలుగా ఉన్న వారందరినీ హతమారుస్తామని హెచ్చరికలు జారీ చేసింది. బలోచిస్తాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు వెళ్లే దారిలో 17 టన్నెళ్లు ఉండగా 8వ టన్నెల్‌లో ముందుగా పట్టాలు పేల్చి, ఆ తరవాత దాడి జరిపింది. రైలుపై బీఎల్‌ఏ దాడి జరిపిందని ప్రభుత్వ వర్గాలు చెప్పినట్టుగా స్థానిక మీడియా వెల్లడించింది.

**రంగంలోకి పాక్ ఆర్మీ:** బీఎల్‌ఏ చేతిలో బందీలుగా ఉన్న ప్రయాణికులను విడిపించేందుకు పాకిస్థాన్ ఆర్మీ రంగంలోకి దిగింది. బీఎల్‌ఏ సభ్యులపై భూతల దాడులతోపాటు వైమానిక దాడు లు కూడా జరుపుతోంది. అయితే భూతల దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టడంతో పాక్ ఆర్మీ వెనక్కి తగ్గిందని బీఎల్‌ఏ కమాండర్ ప్రకటించారు. వైమానిక దాడులు మా త్రం ఇంకా కొనసాగుతున్నట్టు పేర్కొన్నారు. మరోవైపు తాము బందీలుగా తీసుకున్న వారిలో సెలవుపై పంజాబ్‌కు వెళ్తున్న పాకిస్థాన్ ఆర్మీ జవానులు, ఆంటి టెర్రరిజం ఫోర్స్(ఏటీఎఫ్), పాక్ ఇంటెలిజెన్స్ అధికారులు ఉన్నట్టు బీఎల్‌ఏ వెల్లడించింది. భద్ర తా దళాలు ఏదైనా మిలటరీ ఆపరేషన్‌ను ప్రారంభిస్తే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది.

# నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు!

**ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్.. 19న శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం భట్టి, మండలిలో శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, మార్చి 11:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఉభయ సభల (శాసనసభా, మండలి)ను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. గవర్నర్ ప్రసంగం తర్వాత సభను మరుసటి రోజుకు వాయిదా వేయనున్నారు. సభావాయిదా పడిన అనంతరం శాసనసభాపతి, శాసన మండలి చైర్మన్ అధ్యక్షతన బీఏసీ సమా వేశం నిర్వహించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో మాత్రం 12వ తేదీనుంచి 27 వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకు న్నారు. ఈ నెల 19న డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసన సభలో, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మండలిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగంపై సభలో ధన్యవాదాల తీర్మానం తెలపనున్నారు. ఇక 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్లు పెంపు, ఎస్సీ వర్గీకరణపై ఉభయసభల్లో చర్చించి చట్టబద్ధత కల్పించే అవకాశం ఉందని సమాచారం. కాగా, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఆందోళనలు, నిరసనలకు అవకాశం ఇవ్వకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు స్పీకర్ ప్రసాద్‌కుమార్, మం డలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు.

**అస్త్రశస్త్రాలతో అధికార, ప్రతిపక్షాలు సిద్ధం..**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రజా సమస్యలపై ప్రభు త్వాన్ని నిలదీయాలని ప్రధాన ప్రతిపక్ష బీఆర్‌ఎస్‌తో పాటు బీజేపీ సభ్యులు ప్రిపేర్ అవు తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమ లు చేయాలని సర్కార్‌ను నిలదీయాలనే ఆలోచనతో ఉన్నారు. అయితే ప్రతిపక్షాలకు దీటుగా సమాధానం ఇవ్వాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఆగం చేసిందని, ఆ ప్రభుత్వం చేసిన తప్పిదాలనే ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ ముందుకెళ్లుతున్నామని సర్కార్ ఎదురుదాడికి దిగాలనే ఆలోచన చేస్తోంది.




# సభలో నిలదీద్దాం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేసినవారు మన పార్టీ తరఫున ఉభయ సభల్లోనూ ఉన్నారు. వారు 'షాడో కేబినెట్'లా వ్యవహరించి పద్దులపై చర్చ సందర్భంగా బడ్జెట్ ప్రతిపాదనల్లోని డొల్లతనాన్ని ఎండగట్టాలి.." అని కేసీఆర్ స్పష్టం చేశారు. తాగు, సాగునీటి కష్టాలతోపాటు రుణమాఫీ, రైతు భరోసా, విద్యుత్ కోతలు, వ్యవసాయ బోరు మోటార్లు కాలిపోతుండటం, ఎండుతున్న పంటలు వంటి రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో వివిధ రంగాల్లో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం, బడ్జెట్ ప్రతిపాదనలు, పద్దులు, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఎత్తిచూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై నెలకొన్న ప్రజావ్యతిరేకతకు సోషల్ మీడియా అద్దం పడుతోందని, నిజానికి అంతకంటే ఎక్కువ వ్యతిరేకత క్షేత్రస్థాయిలో నెలకొందని పేర్కొన్నారు.

**నలుగురు సభ్యులు గైర్హాజరు**

బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష భేటీకి నలుగురు సభ్యులు ముంద స్తు సమాచారం ఇచ్చి గైర్హాజరు అయ్యారు. వ్యక్తిగత పనులతో తాము సమావేశానికి రాలేకపోతున్నట్టు తెలిపారు. గైర్హా జరైన వారిలో ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, అనిల్‌జాద వ్, ఎమ్మె ల్సీలు శంభీపూర్ రాజు, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఉన్నారు.

**వ్యూహాత్మకంగా వ్యవహరించాలి**

ఆరు గ్యారంటీల పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటి అమల్లో అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ సూచించారు. వాయిదా తీర్మానాలు, స్వల్పకాలిక చర్చల్లో లేవనెత్తాల్సిన అంశాలు వ్యూహాత్మకంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వినూత్న రీతిలో నిరసన తెలుపుతూ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలన్నారు. సభ్యులు మొక్కుబడిగా కాకుండా, సమావేశాలు జరిగే రోజుల్లో ఉదయం 9.30కు బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష కార్యాలయానికి చేరుకోవాలని ఆదేశించారు.

**దాదాపు 25 అంశాలపై దిశానిర్దేశం**

సుమారు మూడు గంటల పాటు సాగిన బీఆర్‌ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్ దాదాపు 25 అంశాలకు సంబంధించి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లులు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ ప్రయోజనాలు, డీఏలు, పీఆర్సీ తదితరాలపై గొంతు వినిపించాలని సూచించారు. మహిళలు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు, వైద్యరంగంలో దిగజారిన ప్రమా ణాలు, దళిత బంధు నిలిపివేత, గొర్రెలు, చేపపిల్లల పంపిణీ, ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం వంటి అంశాలు ప్రస్తావించాల న్నారు. ఏపీ నదీ జలాల చౌర్యం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, ప్రభుత్వ బిల్లుల చెల్లింపులో 20శాతం కమిషన్ల ఆరోపణలు, పరిశ్రమల ఏర్పాటుకు బలవంతపు భూసేకరణ వంటి అంశాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. కేంద్రం నుంచి నిధుల సాధన, కులగణనలో తప్పులు, బెల్ట్‌షాపుల తొలగింపు, ఎల్‌ఆర్‌ఎస్, మేడిగడ్డ పునరుద్ధరణ వంటి అంశాల్లో ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని దిశానిర్దేశం చేశారు.

## బీఆర్‌ఎస్‌కు డిప్యూటీ లీడర్లు

ప్రస్తుతం అసెంబ్లీలో బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష నేతగా, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వ్యవహరిస్తుండగా.. శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఎమ్మెల్సీ మధుసూదనాచారి వ్యవహరిస్తున్నారు. గత అసెంబ్లీ సమావేశాల సమయంలో శాసనసభలో బీఆర్‌ఎస్ విప్‌గా ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మండలిలో విప్‌గా సత్యవతి రాథోడ్‌ను కేసీఆర్ నియమించారు. తాజాగా ఉభయ సభల్లో బీఆర్‌ఎస్ సభ్యులను సమన్వయం చేసేందుకు డిప్యూటీ లీడర్లను నియమిస్తున్నట్టు కేసీఆర్ వెల్లడించారు. శాసనసభలో పార్టీ డిప్యూటీ లీడర్‌గా మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, గంగుల కమలాకర్, మండలిలో ఎల్.రమణ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. గతంలో బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష ఉప నేతగా, శాసనసభ వ్యవహారాల మంత్రిగా, రెండు దశాబ్దాలుగా ఎమ్మెల్యేగా సుదీర్ఘ అనుభవం ఉన్న హరీశ్‌రావు డిప్యూటీ లీడర్‌గా ఎంపికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు బీఆర్‌ఎస్ వర్గాలు వెల్లడించాయి.





# నీటి గోస

**అడుగంటుతున్న భూగర్భజలాలు.. నోళ్లు తెరిచిన ఎస్‌ఆర్‌ఎస్పీ, ఎన్నెస్పీ కాలువలు**

**వట్టిపోయిన బోర్లు.. ఎండుతున్న పంటలు.. ట్యాంకర్ల ద్వారా నీరు పెట్టేందుకు భగీరథయత్నం**

**మరికొన్నిచోట్ల పూర్తిగా పశువుల మేతకు వదిలేస్తున్న రైతాంగం**

**కామారెడ్డి, జనగామ, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో కటకట**

**సూర్యాపేట/రంగారెడ్డి/జనగామ/కామారెడ్డి, మార్చి 11:** భూగర్భ జలాలు అడుగంటి బోర్లు వట్టిపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. పచ్చగా ఎదిగిన వరి పైరు, పొట్టకొచ్చి కళ్లముందే ఎండి పోతుంటే రైతన్న గుండె చెరువవుతున్నది. కరువు ఛాయలు కంటతడి పెట్టిస్తున్నా యి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో యాసంగిలో సాగవుతున్న పంటలకు సాగునీరు అంద డం లేదు. పంటను కాపాడుకునేందుకు కొందరు రైతులు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. కొంచెం ఖరీదు అయినా.. కనీసం పంట పెట్టుబడులైనా రాబట్టుకుందామని ట్యాంకర్లతో పంటకు నీరు పెడు తున్నారు. మరికొందరు చేసేదేం లేక పంటను పశువుల మేతకు వదిలేస్తున్నారు. ఏటా ఇదే నెలలో ఉండే సగటు భూగర్భజలాలు ఈసారి మరింత పడిపోతున్నాయి. ఎగువ నుంచి జలాలు రాకపోవడంతో రాష్ట్రంలో ప్రధాన సాగునీటి వనరులైన ఎస్‌ఆర్‌ఎస్పీ, ఎన్నెస్పీ కాలువలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వీటిపై ఆధారపడిన చెరువులు సైతం ఇంకిపోయాయి. ఇలాంటి విపత్కర సమయంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి పంటలకు జలాలు అందించేలా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. తాజాగా జన గామ జిల్లా వడ్లకొండ గ్రామానికి చెందిన రైతులు రోడ్డెక్కి సాగునీటి కోసం రాస్తారోకో చేపట్టారు.

**కామారెడ్డి జిల్లాలో..:** కామారెడ్డి జిల్లాలో ఏడాది మొత్తం సమృ ద్ధి భూగర్భజలాలు ఉంటాయని రైతులు యాసంగిలో పంటలు సాగు చేశారు. వాతావరణ పరిస్థితులకు పది రోజుల నుంచి భూగర్భజలాలు అడుగంటడంతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామానికి చెందిన రైతులు ట్యాంకర్లతో పంటకు నీరందిస్తున్నారు. అర్ధరాత్రి పొలానికి చేరుకుని తెల్లవారుజాము వరకూ కుటుమంతా పొలంలోనే ఉండి పంటకు నీరు పెడుతున్నారు. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువు ఆయకట్టు పరిధిలోని అడ్లూర్ ఎల్లారెడ్డి, అడ్లూర్, రంగంపేట్, ఇస్రోజివాడి, పోసానిపేట్‌లో పండిస్తున్న పంటలు ఎండిపోయాయి. పంట కాల్వల మరమ్మతులు చేపట్టకపోవడంతో పంటలకు సాగునీరు అందడం లేదని పోసానిపేట రైతులు వాపోతున్నారు. సదాశివనగర్ మండలం బొంపల్లి, ఉత్తనూర్, బీర్కూర్, నస్రూల్లాబాద్ తదితర మండలాల్లోనూ ఇదే పరిస్థితి.

**సూర్యాపేట జిల్లాలో..:** యాసంగిలో సూర్యాపేట జిల్లావ్యాప్తంగా రైతులు 4.76 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. వీటిలో 1.80 లక్షల ఎకరాలు పైగా బోరు బావుల కింద సాగవుతున్నాయి. మరో 2.92 లక్షల ఎకరాలు ఎస్సార్‌ఎస్పీ, మూసీ, ఎన్నెస్పీ ఆధారంగా సాగవుతున్నాయి. ఎస్సార్‌ఎస్పీ ఆయకట్టు పరిధిలో 1,08,490 లక్షల ఎకరాలు, ఎన్నెస్పీ 1,73,931 లక్షల ఎకరాలు, మూసీ ప్రాజెక్ట్ కింద 10,664 ఎకరాలు పండుతున్నాయి. బోర్లు, బావుల కింద 1,80,659 లక్షల ఎకరాల్లో వరి సాగవుతున్నది. ప్రస్తుతం ఎస్సార్‌ఎస్పీ నుంచి సాగు నీరందక 8,160 ఎకరాల్లో పంట ఎండింది. పరిస్థితి మరో 15 రోజులు ఇలాగే కొనసాగితే పంట పూర్తిగా చేతికి రాకుండాపోయే పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుతం జిల్లా సగటు భూగర్భజలాలు 8.29 మీటర్లలో అందుబాటులో ఉన్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. కానీ.. హుజూర్ నగర్ ప్రాంతంలో 20.46 మీటర్లు, నూతనకల్ ప్రాంతంలో 15.93 మీటర్లు, జాజిరెడ్డి గుడెం, చిలుకూరు మండలాల్లో 12 మీటర్లు, సూర్యాపేటలో 11.81 మీటర్ల మేరకు భూగర్భజలాలు పడిపోయాయి.

**రంగారెడ్డి జిల్లాలో..:** రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటడంతో పంటలు ఎండుతున్నాయి. కొందరు రైతులు పంటలను కాపాడుకునేందుకు ట్యాంకర్లను వినియోగిస్తున్నారు. మరికొందరు ఇప్పటికే పశువుల మేతకు వదిలేశారు. జిల్లాలో యాసంగి సీజన్‌లో 50 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారు. ప్రస్తుతం ఆమనగల్లు, మాడ్గుల, మంచాల, కడ్తాల్, తలకొండపల్లి, మహేశ్వరం, కందుకూరు, చేవెళ్ల, షాబాద్, కేశంపేట, కొందుర్గు కొత్తూరు మండలాల్లో భూగర్భ జలాలు అడుగంటడంతో పంటలు ఎండిపోయాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల్లో పంట నష్ట తీవ్రత ఎక్కువగా కనిపిస్తున్నది. జిల్లాలో ఫిబ్రవరిలోనే భూగర్భ జలాలు 11.22 మీటర్లకు పడిపోయాయి. ఇక మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**జనగామ జిల్లాలో..:** జనగామ జిల్లా పరిధిలోని బచ్చన్నపేట, జనగామ మండలాల్లో కరువు పరిస్థితులు దాపురించాయి. యాసంగి ప్రారంభమైన నాటి నుంచి ఆయా మండలాలకు సాగునీరు అందడం లేదు. భూగర్భజలాలు అడుగంటడంతోనే ఈ పరిస్థితి. సీజన్‌లో 1.67 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు అయింది. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో దానిలో సగమైనా చేతికొచ్చే పరిస్థితి లేదు. జనగామ మండలానికి ప్రధాన నీటి వనరైన బొమ్మకూరు రిజర్వాయర్ నుంచి ఈ ప్రాంతానికి సాగునీరు ఇవ్వాల్సి ఉండగా, వాటిని తపాస్‌పల్లికి తరలించి అక్కడి నుంచి ఆలేరు ప్రాంతంలోని పంటలకు నీటిపారుదలశాఖ అందిస్తున్నది. దీంతో జనగామ నియోజకవర్గ పరిధిలోని పంటలు ఎండుతున్నాయి. జనగామ మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన రైతులు సాగునీటి కోసం ఇటీవల ధర్నా చేపట్టారు. గ్రామ చెరువును గోదావరి జలాలతో నింపాలని డిమాండ్ చేశారు.